నవభూమి
హైదరాబాద్
04 జూలై,2025 శుక్రవారం పేజీలు:13
www.epaper.navabhoomi.in




# అలిగిన ఎమ్మెల్యేలు..
# ఖర్గే బుజ్జగింపులు



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 3: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేబినెట్‌లో చోటు దక్కని అసంతృప్త ఎమ్మెల్యేలను బుజ్జగించే పనిలో ఏఐసీసీ అధ్యక్షుడు, ఎంపీ మల్లికార్జున్ ఖర్గే నిమగ్నమయ్యారు. గురువారం రాత్రి తాజ్ కృష్ణా హోటల్‌లో ఖర్గేను ఎమ్మెల్యేలు ప్రేమసాగర్ రావు, మల్‌రెడ్డి రంగారెడ్డి, బాలు నాయక్ తదితరులు విడివిడిగా కలిశారు. ఈ సందర్భంగా తాము మంత్రి పదవులపై ఆశలు పెట్టుకున్నామని పార్టీ అధినేత ఖర్గేకు వివరించారు. ఈ సందర్భంగా వారితో ఖర్గే కీలక వ్యాఖ్యలు చేసినట్లు తెలుస్తోంది.

ఆ క్రమంలో తొలుత ఖర్గేతో ప్రేమసాగర్ రావు సమావేశమయ్యారు. కేబినెట్‌లో చోటు కల్పించలేమంటూ ప్రేమ సాగర్ రావుకు ఖర్గే స్పష్టం చేశారు. అయితే చీఫ్ విప్ హోదా కల్పిస్తామని పేర్కొన్నారు. ఈ ఆఫర్‌ను ఆయన తిరస్కరించారు. అనంతరం అక్కడి నుంచి ప్రేమ సాగర్ రావు అలిగి వెళ్లిపోయారు. దీంతో ఆయన్ను బుజ్జగించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క రంగంలోకి దిగారు.

మరోవైపు రెడ్డి సామాజిక వర్గానికి మంత్రివర్గంలో స్థానం ఉండక పోవచ్చని పలువురు ఎమ్మెల్యేలకు ఖర్గే స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. దీంతో మల్ రెడ్డి రంగారెడ్డి, పరిగి రామ్మోహన్ రావులు అసంతృప్తిగా బయటకి వెళ్లిపోయారు. అలాగే మంత్రివర్గంలో సీనియర్లకు అవకాశం కల్పించాలని ఖర్గేను సుదర్శన్ రెడ్డి కోరారు. దీంతో ఆయనకు సైతం ఖర్గే సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ఇంకోవైపు బంజారాలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించాలంటూ ఎమ్మెల్యే బాలు నాయక్ కోరారు. దీనిపై ఖర్గే స్పందిస్తూ.. కష్టపడితే అవకాశాలు ఉంటాయని బాలు నాయక్‌తో ఖర్గే చెప్పినట్లు సమాచారం. ఇక తనకు ముందస్తు కార్యక్రమం కారణంగా.. ఈ సమావేశానికి రాలేకపోతున్నట్లు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.. పార్టీ సీనియర్లకు తెలిపారు. అయితే తనకు ఫోన్ కాల్ రాలేదని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి వెల్లడించారు. ఇక, ఖర్గేతో భేటీ అనంతరం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. ఖర్గే తమకు సమయం ఇచ్చి మాట్లాడారన్నారు. ఒక్కొక్కరిని విడివిడిగా పిలిచి మాట్లాడారని చెప్పారు. తాము చెప్పిన మాటలు ఖర్గే శ్రద్ధగా విన్నారని.. ఉమ్మడి 10 జిల్లాకు ఒక మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశామన్నారు. ఇచ్చిన జిల్లాకే మంత్రి పదవులు ఇస్తే బాగోదని తాము సూచన చేశామన్నారు. రాష్ట్ర జనాభాలో 45 శాతం జనాభా ఉన్న హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలకు మంత్రి పదవి ఇవ్వలేదని గుర్తు చేశామన్నారు. సగం స్టేట్‌కి ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వలేదని పరిస్థితిని ఖర్గేకు వివరించామన్నారు మల్ రెడ్డి రంగారెడ్డి.

**పెట్టుబడులకు కేంద్రంగా తెలంగాణ: సీఎం రేవంత్ రెడ్డి**

హైదరాబాద్‌ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. గురువారం మహేశ్వరంలో మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మహేశ్వరంలో మలబార్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.

డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్‌ను ఆవిష్కరించబోతున్నట్లు ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ప్రకటించారు. రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నామన్నారు. మహేశ్వరం లో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నామని పేర్కొన్నారు.

ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలు మార్చలేదని గుర్తు చేశారు. పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నామని వివరించారు. పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వంపై నమ్మకం ఉంచి యూనిట్ ఏర్పాటు చేసిన మలబార్ గ్రూప్‌నకు ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర పర్యటనలో భాగంగా ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే గురువారం సాయంత్రం హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్‌లో దిగిన ఆయనకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు స్వాగతం పలికారు. అనంతరం నగరంలోని తాజ్ కృష్ణ హోటల్‌కు ఖర్గే చేరుకున్నారు. అయితే మంత్రి పదవి ఆశించి భంగపడ్డ పలువురు ఎమ్మెల్యేలతో ఖర్గే భేటీ కానున్నారు. అందుకోసం వారికి ఖర్గే అపాయింట్‌మెంట్ ఇచ్చారు. కాగా, ఆది శ్రీనివాస్, బాలు నాయక్, మల్‌రెడ్డి రంగారెడ్డి, ప్రేమ్ సాగర్ రావు, సుదర్శన్ రెడ్డి, తదితరులు ఇప్పటికే తాజ్ కృష్ణా హోటల్‌కు చేరుకున్నారు. అలాగే తెలంగాణ విద్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళీ, అగ్రికల్చర్ యూనివర్సిటీ వీసీ అల్దాస్ జానయ్య సైతం ఖర్గేతో భేటీ కానున్నారు. జులై 4వ తేదీన నగరంలోని ఎల్బీ స్టేడియంలో పార్టీ కార్యకర్తలతో భారీ సభ జరగనుంది. ఈ సభకు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఆ సందర్భంగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు క్యాడర్‌కు ఆయన దిశానిర్దేశం చేయనున్నారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి భారీగా కేడర్‌ను ఈ సభకు తరలించేందుకు ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. మరోవైపు శుక్రవారం జరగనున్న ఈ సభకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది.

# పారిశుద్ధ్యం అస్తవ్యస్తం

**హిమాయత్ నగర్, జూలై 3 నవభూమి :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో క్లీన్ అండ్ గ్రీన్‌గా రూపుదిద్దుకున్న భాగ్యనగరం కాంగ్రెస్ పాలనలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. ఎక్కడ చూసినా పేరుకు పోయిన చెత్త కుప్పలే దర్శన మిస్తున్నాయి. హిమాయత్ నగర్ డివిజన్‌లో రోజుల తరబడి చెత్తా, చెదారం తొలగించక పోవడం, రోడ్ల పక్కన వ్యర్థాలను వేస్తున్న పట్టించుకోక పోవడంతో బస్తీలు, కాలనీలు, రహదారులు కంపు కొడుతున్నాయి. బస్తీలు, కాలనీల్లో రోడ్లు శుభ్రం చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వహించక పోవడంతో ఎక్కడ చూసినా చెత్తా చెదారం కనిపిస్తుందని స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పేరుకుపోయిన చెత్తకుప్పల వల్ల దుర్వాసన వెదజలడం వల్ల దోమలు, ఈగలు వ్యాపించి తద్వారా మలేరియా, డెంగీ వంటి వ్యాధులు ప్రబలే ప్రమాదముందని స్థానిక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చెత్త, చెదారంను ఇండ్లలో నుంచి తీసుకు వచ్చి పారిశుద్ధ్య సిబ్బంది రోడ్లపై వేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా హిమాయత్ నగర్, విఠల్‌వాడి, నారాయణగూడ, హైదర్‌గూడతో పాటు బస్తీలు, కాలనీలలో చెత్తా చెదారం, నిర్మాణ వ్యర్థాలు, చెట్ల కొమ్మలతో అపరిశుభ్రకరమైన వాతావరణం నెలకొంది.

## సిగాచి దుర్ఘటన.. ఇంటర్వ్యూకు వచ్చిన
# యువతి అదృశ్యం



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 3: పాశమైలారంలో సిగాచి పరిశ్రమ వద్ద సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఘటనా స్థలంలో శిథిలాలను తొలగిస్తున్నారు. అయితే సిగాచి పరిశ్రమలో ఇంకా పది మంది ఆచూకి లభించలేదు. ఇదిలా ఉండగా.. సిగాచి పరిశ్రమలో ప్రమాదం జరిగిన టైంలో ఇంటర్వ్యూకు వచ్చిన ఓ యువతి గల్లంతైంది. సోమవారం (జూన్ 30) ఉదయాన్నే ఓ యువతి సిగాచి కంపెనీలో ఇంటర్వ్యూకి వచ్చింది. ఆమె హెచ్ఆర్ ఛాంబర్‌కు వెళ్లిన సమయంలో ప్రమాదం చోటు చేసుకుందని ఇతర కార్మికులు చెబుతున్నారు. అయితే ఇప్పటి వరకు ఆ యువతి జాడ తెలియని పరిస్థితి. ఆమె ఎవరు, ఎక్కడి నుంచి వచ్చిందనే విషయంపై కూడా స్పష్టత లేదు. శిథిలాలను తొలగిస్తే క్లారిటీ వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు సిగాచి పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో మృతుల సంఖ్యపై కూడా సరైన క్లారిటీ లేదు. మొదట 40 అని చెప్పి తరువాత 38 మంది చెందినట్లు ప్రకటించారు. మరో 35 మంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు 18 మృతదేహాలను కుటుంబసభ్యులకు అప్పగించారు. ఇక సిగాచి పరిశ్రమ వద్ద గల్లంతైన వారి కోసం బంధువులు ఎదురుచూస్తున్నారు. ఘటన జరిగి నాలుగు రోజులైనా ఇప్పటికి తమ వారి ఆచూకీ చెప్పడం లేదంటూ ఆందోళనకు దిగారు. అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా.. కుమారుడి జస్టిన్ ఆచూకీ తెలియలేదు అంటూ తండ్రి రాందాస్ కన్నీరు పర్యంతమయ్యారు. మర్ఫీ నగర్‌కు చెందిన జస్టిన్ (22) ఆచూకీ తెలపడం లేదంటూ కుటుంబీకులు, బంధువుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వారి ఆందోళనను అడ్డగించిన పోలీసులు... వారిని పరిశ్రమ నుంచి పంపించేందుకు యత్నించారు. దీంతో జస్టిన్ తండ్రి రాయితో తలబాదుకుని రోదించడం అక్కడి వారిని కంటతడి పెట్టించింది. రాయితో తలపై గాయం చేసుకున్న రాందాస్‌కు వైద్యులు చికిత్స అందించారు. రాందాస్‌కు పోలీసు, ఇతర విభాగ అధికారులు సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. సిగాచి పరిశ్రమ వద్దకు ఎక్స్పర్ట్ కమిటీ రాకతో పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. సిగాచి పరిశ్రమ వద్ద మీడియాపై ఆంక్షలు విధించారు. పరిశ్రమ వద్ద నుంచి మీడియాను బలవంతంగా దూరంగా పంపించారు పోలీసులు. బాధిత కుటుంబాల ఆందోళనను కవర్ చేస్తున్నారనే కారణంతో మీడియాను పోలీసులు బయటకు పంపించినట్లు తెలుస్తోంది.

## కేసీఆర్ ఆరోగ్యంపై
# సీఎం రేవంత్ రెడ్డి ఆరా



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 3: మాజీ సీఎం, బీఆర్ఎస్ చీఫ్ కె. చంద్రశేఖర్ రావు ఆరోగ్యంపై తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆరా తీశారు. కేసీఆర్ అనారోగ్యానికి గురికావడం.. వెంటనే ప్రైవేట్ ఆసుపత్రిలో చేరడంతోపాటు ఆయనకు అందిస్తున్న చికిత్సకు సంబంధించిన వివరాలను ఆసుపత్రి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. కేసీఆర్‌కు మెరుగైన చికిత్స అందించాలని ఈ సందర్భంగా వైద్యులు, ఉన్నతాధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. మాజీ సీఎం కేసీఆర్ త్వరగా కోలుకోవాలని.. మంచి ఆరోగ్యంతో తిరిగి ప్రజాసేవలో పాల్గొనాలని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

కొన్ని రోజులుగా జలుబు, దగ్గు, జ్వరంతో మాజీ సీఎం కేసీఆర్ బాధపడుతున్నారు. దీంతో ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ నుంచి గురువారం నాడు నందినగర్‌లోని తన నివాసానికి కేసీఆర్ చేరుకున్నారు. అక్కడ ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అయితే ఆయనకు మరిన్ని వైద్య పరీక్షలు నిర్వహించాల్సి ఉంది. దీంతో ఆయన్ను ఆసుపత్రిలో చేరాలని వైద్యులు సూచించారు. వారి సూచనలకు అనుగుణంగా సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో కేసీఆర్ చేరారు. ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించారు.

## పట్నం చెరువు కట్ట కింద రోడ్డు పైన చెట్లను తొలగించాలి

### మున్సిపల్ కమిషనర్‌కు బీజేపీ నేతల వినతి





**ఇబ్రహీంపట్నం, జులై 3 (నవభూమి ప్రతినిధి):** శేరిగూడ నుండి ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రానికి వెళ్ళే చెరువు కట్ట కింద సాగర్ రహదారికి ఇరువైపులా ఉన్న చెట్లను తొలగించాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్ ఆధ్వర్యంలో నాయకులు మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల మహేందర్, బీజేవైయం జిల్లా నాయకులు మైలారం విజయ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఆడపు రాఘవేంద్ర లు మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం చెరువు కట్ట గుండా సాగర్ రహదారికి ఇరువైపులా ఉన్న చెట్ల వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. చెట్ల వల్ల రహదారి, వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. వెంటనే తగు చర్యలు చేపట్టి రోడ్డు పైకి పెరుగుతున్న చెట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేవైయం జిల్లా నాయకులు అనిల్, రూపక్ సాగర్, బీజెపీ మున్సిపల్ నాయకులు జోర్రిగల అశోక్, ఆకుల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన ఆలయ కమిటీ ధర్మకర్త కొలను శ్రీనివాస్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేటలో వెలసినటువంటి శ్రీకనకదుర్గ అమ్మవారి దేవాలయంలో నుంచి పది రోజులు వారాహి నవరాత్రులు అత్యంత వైభవోపేతంగా ప్రారంభమయ్యేయి. ఇందులో భాగంగా ఈరోజు 8వ రోజుగా అమ్మవారి ఆలయంలో ఆలయ ధర్మకర్త శ్రీమాన్ కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు సత్యం స్వామి వారి ఆధ్వర్యంలో పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల బరిలో జై స్వరాజ్ పార్టీ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 3:** తెలంగాణలోని జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి త్వరలో జరగనున్న ఉప ఎన్నికల్లో జై స్వరాజ్ పార్టీ పోటీ చేస్తుందని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ తెలిపారు. ఆశావాహుల దరఖాస్తులను పరిశీలించి త్వరలో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థి పేరును ఖరారు చేస్తామని గురువారం కేఎస్ఆర్ గౌడ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికే పార్టీ శ్రేణులు ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన కసరత్తు ప్రారంభించారని ఆయన అన్నారు



## నిబద్ధతతో పని చేస్తా, కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఇవ్వండి

### ■ కాంగ్రెస్ మండల కార్యనిర్వహక అధ్యక్షులు కోడూరి రమేష్

**ఇబ్రహీంపట్నం, జులై 3 (నవభూమి ప్రతినిధి):** కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే తనకు కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవి ఇవ్వాలని ఆ పార్టీ మండల కార్యనిర్వహక అధ్యక్షులు కోడూరి రమేష్ పార్టీ నాయకత్వాన్ని కోరారు. గురువారం ఇబ్రహీంపట్నం ఏ బ్లాక్ సమావేశంలో ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ మండల నూతన అధ్యక్ష పదవికి ఆయన నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను ఏ బ్లాక్ అధ్యక్షులు పాండురంగారెడ్డి, ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, పీసీసీ సభ్యులు, మాజీ జడ్పీటీసీ భూపతిగళ్ళ మహిపాల్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మంకాల కరుణాకర్ లకు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల కార్యనిర్వహక అధ్యక్షులు కోడూరి రమేష్ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మాల్ రెడ్డి రంగారెడ్డి తన మీద నమ్మకంతో ఇబ్రహీంపట్నం మండల కార్యనిర్వహక అధ్యక్ష పదవి ఇస్తే నమ్మకంతో బాధ్యతతో చేశానని అన్నారు. ఇప్పుడు కూడా నమ్మకంతో తనకు మండల అధ్యక్ష పదవి ఇస్తే



మండలంలో కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని చెప్పారు. అదే విధంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. మండల ప్రజలకు ఏ సమస్యలు ఉన్నా వారిని స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి, ఆయన సహకారంతో పరిష్కరించినట్లు చెప్పారు. భవిష్యత్తులోనూ పార్టీ కోసం పనిచేస్తామని, తనపై నమ్మకంతో తనకు మండల అధ్యక్ష బాధ్యతలు అప్పగించాలని కోరారు.

## గంజాయి విక్రయిస్తున్న డెలివరీ బాయ్ అరెస్ట్

### ■ 2.1 కేజీల గంజాయి స్వాధీనం



**కూకట్‌పల్లి, జూలై 3 (నవభూమి ప్రతినిధి):** కూకట్‌పల్లి ఫోర్త్ స్టేజి వద్ద గంజాయి అమ్మకాలకు పాల్పడుతున్న ఓ డెలివరీ బాయ్‌ను ఎస్‌సిఎఫ్‌డి ప్రత్యేక బృందం అరెస్ట్ చేసింది. బాలానగర్ పరిధిలో ఈ ఘటన జరిగింది..అనంతపురం జిల్లా పీకే పీ తండా, నల్లమడకు చెందిన రమావత్ లోక్నాథ్ నాయక్ (29) అనే యువకుడు, ప్రస్తుతం కేపిహెచ్బీ కాలనీలో




నివసిస్తూ, డెలివరీ ఉద్యోగంతో పాటు గంజాయి విక్రయాలు చేస్తున్నట్లు సమాచారం అందిన నేపథ్యంలో అధికారులు అతన్ని పట్టుకున్నారు. పట్టుబడిన నిందితుడి వద్ద నుండి మొత్తం 2.1 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇతను గంజాయిని చిన్న చిన్న ప్యాకెట్లుగా తయారుచేసి యువతకు విక్రయిస్తున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. ఈ ఆపరేషన్‌కు నాయకత్వం వహించిన ఎస్‌సిఎఫ్‌డి టీం లీడర్ నాగరాజు మాట్లాడుతూ, నిందితుడిని బాలానగర్ పోలీస్ స్టేషన్లో అప్పగించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి విచారణ ప్రారంభించినట్లు పోలీసులు పేర్కొన్నారు.

## కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌ను కలిసిన బండి రమేష్

### ■ నియోజకవర్గ సమస్యలు పరిష్కరించాలని వినతి

**కూకట్‌పల్లి, జూలై 3, (నవభూమి ప్రతినిధి):** కూకట్‌పల్లి నియోజకవర్గ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లేందుకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ గురువారం జోన్ కార్యాలయాన్ని సందర్శించారు. కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన బండి రమేష్, ప్రజలు ఇబ్బంది పడుతున్న సమస్యలపై చర్చించారు. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వేగంగా పూర్తిచేయాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని లోతట్టు ప్రాంతాల్లో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. నయాపైప్‌లైన్‌లు, డ్రైనేజీ మార్గాల పరిశుభ్రత వంటి అంశాలపై చొరవ చూపాలని, ప్రజలకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.



ఈ సందర్భంగా అధికారుల స్పందనపై సంతృప్తి వ్యక్తం చేసిన బండి, నియోజకవర్గంలో ప్రజల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని తెలిపారు

## ఐపిఓ కోసం గోప్యంగా డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్

**హైదరాబాద్ 03, జూలై (నవభూమి):** గజా క్యాపిటల్ బ్రాండ్ కింద కార్యకలాపాలను నిర్వహించే గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్, తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ కోసం రెగ్యులేటర్ వద్ద రహస్య డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్(డిఆర్హెచ్పి) ను దాఖలు చేసింది. 2004లో కార్యకలాపాలను ప్రారంభించిన సంస్థ విద్య, వినియోగదారు , ఆర్థిక సేవల రంగాలతో సహా పలు రంగాలలో విస్తరించి ఉన్న కంపెనీలకు మూలధనాన్ని అందిస్తుంది. జనవరి 2025లో కంపెనీ ప్రైవేట్ నుండి పబ్లిక్ లిమిటెడ్‌గా మారి, తమ పేరును గజా ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్‌గా మార్పు చేసుకుంది. ఈ నెల ప్రారంభంలో ప్రీ-ఐపిఓ నిధుల సేకరణ రౌండ్‌లో కంపెనీ రూ. 125 కోట్లు సేకరించింది, దీని విలువ రూ. 1,625 కోట్లు. కొత్త ఇష్యూ ఆదాయం ఫండ్ మేనేజర్ల మూలధనాన్ని కొత్త నిధులను సీడ్ చేయడానికి మరియు భారతదేశం , విదేశాలలో పంపిణీ సామర్థ్యాలను విస్తరించడానికి ఉద్దేశించబడినది . ఇది కొత్త ఫండ్ నిర్వహణ వ్యూహాలలోకి విస్తరించడానికి ఉపయోగించబడుతుంది. 2004లో స్థాపించబడిన గజా క్యాపిటల్, పనితీరు, విలువ సృష్టిలో చక్కటి ట్రాక్ రికార్డ్‌తో భారతదేశపు మొట్టమొదటి సంస్థాగత , స్వతంత్ర ప్రైవేట్ ఈక్విటీ సంస్థగా స్థిరపడింది. సంస్థ డైరెక్టర్ల బోర్డుకు శ్రీ యు.కె. సిన్హా (నాన్-ఎగ్జిక్యూటివ్ చైర్మన్) అధ్యక్షత వహిస్తున్నారు.

# కూకట్‌పల్లి సీఐ రాజేష్ బదిలీ

## సీపీ అవినాష్ మహంతి ఉత్తర్వులు



కూకట్‌పల్లి, జూలై 3 ( నవభూమి ప్రతినిధి): సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పని చేస్తున్న పలు పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్లను బదిలీ చేస్తూ సీపీ అవినాష్ మహంతి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మార్పులలో భాగంగా కూకట్‌పల్లి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సీఐ రాజేష్‌ను రాజేంద్రనగర్ సిసిఎస్ విభాగానికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో కమిషనరేట్‌కి చెందిన ఎకనామిక్ అఫెన్సెస్ వింగ్ లో పనిచేస్తున్న వెంకట సుబ్బారావును కొత్తగా కూకట్‌పల్లి సీఐగా నియమించారు. కాగా సిఐ రాజేష్ కూకట్ పల్లి ప్రాంతంలో విధినిర్వహణ లో పలువురి మన్ననలను పొందారు. సంబంధిత ప్రాంతాల్లో పోలీసులు త్వరలోనే బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రజల అవసరాల పరిష్కారానికి కొత్తగా నియమితులైన అధికారులు కృషి చేస్తారని పోలీస్ వర్గాలు పేర్కొన్నాయి. సేవా పరిరక్షణ, పరిపాలనా అవసరాల దృష్ట్యా ఈ బదిలీలు చేసినట్టు అధికారులు తెలిపారు

# గౌతమ్ నగర్ డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న యుఎల్‌సి సమస్యపై కలెక్టర్‌ను కలసి విజ్ఞప్తి చేసిన ఎమ్మెల్యే మర్రి, కార్పొరేటర్ మేకల



మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి : మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని గౌతమ్ నగర్ డివిజన్ లో దశాబ్దం కాలం పాటు పెండింగ్ లో ఉన్న యు ఎల్ సి సమస్యను పరిష్కరించాలని కోరుతూ పలు కాలనీల ప్రజలతో కలిసి వెళ్లి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ను గురువారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ విజ్ఞప్తి చేశారు. మల్లికార్జున నగర్ యు ఎల్ సి సమస్య వల్ల ఇక్కడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, బైరు అనిల్ కుమార్, మల్లికార్జున నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటయ్య, అచ్యుతా రావు, గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

# రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను సత్కరించిన నేతలు



హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 3: షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ లక్ష్మణ్ కుమార్ ను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి సయ్యద్ ఫస్సి హుస్సేన్ శాలువాతో సత్కరించారు ఉమెర్సోత్వాల్ చైర్మన్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు హరి సింగ్, సత్తార్ తో పాటు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

# మంత్రి తుమ్మలను శుభకార్యానికి ఆహ్వానించిన మాజీ జడ్పీటీసీ పైడి

దమ్మపేట జూలై 3 నవభూమి: ఈనెల 13న సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం వాసిరెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగే తన మనవడి బారసాల ఆహ్వాన పత్రికను (పైడి)..రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి అందజేసి, దమ్మపేట మండల సీనియర్ నాయకులు మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కార్యక్రమానికి మంత్రిని ఆహ్వానించారు

# నాలాల ఆక్రమణలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్ సీరియస్

- బాలానగర్ వినాయకనగర్‌లో పరిశీలన
- గేటు తాళం పగలగొట్టిన కమిషనర్
- నాలా మొదటి నుండి చివరి వరకు డ్రోన్ కెమెరాలతో వీడియో చిత్రీకరణ చేస్తాం



కూకట్‌పల్లి, జూలై 3 (నవభూమి ప్రతినిధి): హైదరాబాద్ మున్సిపల్ హైడ్రాలిక్ కమిషనర్ రంగనాథ్ గురువారం బాలానగర్ పరిధిలోని వినాయకనగర్, కళ్యాణినగర్, సాయినగర్ కాలనీల్లో నాలా ఆక్రమణలపై ఆకస్మికంగా పర్యటించారు. ఆయనతో పాటు అధికారులు, స్థానిక కాంగ్రెస్ నేతలు కూడా పాల్గొన్నారు. కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎ-బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి స్వాగతం పలికిన అనంతరం, కమిషనర్ రంగనాథ్ వినాయకనగర్ గడ్డి చేను సమీపంలోని నాలాను పరిశీలించారు. అయితే నాలాకు వెళ్లే దారిలో గేట్లు వేసి, తాళాలు వేసిన విషయంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్పందనలో రంగనాథ్ అధికారులను ఆదేశిస్తూ తాళం పగలగొట్టి లోపలికి వెళ్లారు.



**నాలా కబ్జాపై కమిషనర్ ఆగ్రహం.....**

తాళాలు తీసిన అనంతరం నాలా ప్రవాహ మార్గాన్ని పరిశీలించిన కమిషనర్, ఆక్రమణలు స్పష్టంగా కనిపించడంతో చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. నాలా అడ్డు ఎంత ఉండాలో లెక్కలు ప్రకారం కొలిచి, కబ్జాలను తొలగించాలన్నారు.. గడ్డి చేనులో పోసిన మట్టిని పూర్తిగా తీసేయాలని స్పష్టం చేశారు. కళ్యాణినగర్, సాయినగర్ పర్యటన తర్వాత కమిషనర్ కళ్యాణి నగర్ చివరి ప్రాంతాలు, సాయినగర్ సాయిబాబా ఆలయం వద్ద నాలా పరిసరాలను పరిశీలించారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, ఈ ప్రాంతాలు వరద ముంపుకు గురవుతున్నాయని పేర్కొన్నారు.

**డ్రోన్‌తో వీడియో డాక్యుమెంటేషన్**

నాలా మొదటి నుండి చివరి వరకు డ్రోన్ కెమెరాలతో వీడియో తీసి, పూర్తిగా డాక్యుమెంట్ చేస్తామన్నారు. వారం రోజుల్లో కాలనీ ప్రజలతో సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. ఖాళీ స్థలాల్లో, నాలాలో ఎవరు ఆక్రమణ చేశారో తక్షణం తొలగిస్తామని చెప్పారు. స్ట్రీట్ నిర్మాణాలూ ఉపేక్షించం అని రంగనాథ్ స్పష్టం చేశారు.

**కమిషనర్‌తో పాటు పాల్గొన్నవారు....**

ఈ పర్యటనలో హైడ్రా అధికారులు, కాంగ్రెస్ నేతలు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, పులి శ్రీకాంత్ పటేల్, పులి శివ కుమార్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొండకింది పుష్పారెడ్డి, ఫిషర్మెన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్ ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు మదన్ మోహన్, జెల్లా శివ తదితరులు పాల్గొన్నారు.

# గోషామహల్ సీటు టిడిపిదే:

## రాజాసింగ్‌కు సవాల్ విసిరిన ప్రశాంత్ నందేష్ యాదవ్

హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై3: బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ కు దమ్ము ధైర్యం ఉంటే స్పీకర్ ఫార్మెట్లో రాజీనామా సమర్పించాలని గోషామహల్ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ ప్రశాంత్ నందేష్ యాదవ్ సవాల్ విసిరారు. ఈ మేరకు ఆయన గురువారం గోషామహల్ లో విలేకరులతో ప్రసంగించారు. స్పీకర్ ఫార్మెట్లో రాజీనామా ఇవ్వకుండా బిజెపి నేత కిషన్ రెడ్డికి రాజీనామా సమర్పిస్తున్నట్లుగా వినతి పత్రం అందజేయడం హాస్య స్పదంగా ఉందన్నారు. రాజాసింగ్ స్పీకర్ ఫార్మెట్ లో రాజీనామా చేస్తే రాజకీయ భవిష్యత్తు ఉండదన్నారు. ఇదే ఆయనకు చివరి అవకాశమవుతుందని జోష్యం చెప్పారు. స్పీకర్ ఫార్మెట్ లో రాజీనామా చేసి తిరిగి ఎన్నికల్లో నిలబడితే తన బలం ఏమిటో తెలుస్తుందని అన్నారు. రాజాసింగ్ ఇలాంటి బెదిరింపు రాజకీయాలు



చేయడం సాధారణమే అన్నారు. నేనే నియోజకవర్గానికి దిక్కు అన్న ధీమాతో రాజాసింగ్ ఉండడం ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. హైదరాబాదు మున్సిపల్ ఎన్నికల్లో టిడిపి పోటీ చేస్తుందని అత్యధిక సీట్లను గెలుచుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. గోషామహల్ లో ఉప ఎన్నిక వస్తే అభ్యర్థి ఖరారు విషయం అధినేత చంద్రబాబు నాయుడు చూసుకుంటారని పేర్కొన్నారు.

# మల్కాజిగిరి నియోజకవర్గంలో ప్రభుత్వ భూములను రక్షించండి



అల్వాల్ ,నవభూమి ప్రతినిధి, జూలై 3: ప్రభుత్వ భూములను కబ్జా దారుల నుండి కాపాడండి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్లో కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి నీ మల్కాజిగిరి నియోజకవర్గం సీనియర్ నాయకులు కార్పొరేటర్లతో కలిశారు. గురువారం నాయకులతో కార్యకర్తలతో కలిసి మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టరేట్లో సమావేశమయ్యారు . ముఖ్యంగా డంపింగ్ యార్డ్ ను తొలగించి ముందు స్మశాన వాటిక గ తీర్చిదిద్దాలని రాక్ ఎంక్లేవ్ లో పట్టాదారులను గుర్తించి వారి ప్లాట్లను కేటాయించాలని కబ్జాకు గురి అవుతున్న భూములను అన్యాక్రాంతం కాకుండా కాపాడి ప్రభుత్వ ఆఫీసులకు కేటాయించాలని విన్నవించారు సానుకూలంగా స్పందించి 15, 20 రోజులలో పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని





కలెక్టర్ వారికి తెలియపరిచారు ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు శాంతి శ్రీనివాసరెడ్డి సునీత రాము యాదవ్ బద్దం పరుశరామిరెడ్డి రాము యాదవ్ అనిల్ కిషోర్ గౌడ్ డోలి రమేష్ మెమోరీ శ్రీధర్ గౌడ్ పాల్గొన్నారు

## ఎల్బీ స్టేడియంలో జరిగే కాంగ్రెస్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

### టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్‌తో సమీక్ష సమావేశం



**కూకట్‌పల్లి, జూలై 3, (నవభూమి ప్రతినిధి):** రాబోయే శుక్రవారం ఎల్బీ స్టేడియంలో జరుగనున్న తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, బండి రమేష్ లు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం మూసాపేట్‌లోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ బహిరంగ సభకు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరుకానున్నారు. రాష్ట్ర నాయకత్వం మద్దతుతో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయడానికి నేతలు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సారయ్య పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో పార్టీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం ర్యాలీలు, ప్రచార కార్యక్రమాల నిర్వహణపై చర్చించారు.

## జై స్వరాజ్ పార్టీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీనివాస చారి



**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 3:** జై స్వరాజ్ పార్టీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా కె. శ్రీనివాస చారిని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ బుధవారం నియమించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూలు జిల్లా కొడుమూరు మండలం లక్ష్మీ నగర్ గ్రామానికి చెందిన శ్రీనివాస చారికి జిల్లాలో మంచి రాజకీయ అనుభవం ఉన్నది. అనేక ప్రజా సంబంధాలు, విస్తృత రాజకీయ అనుభవం ఉన్న శ్రీనివాస చారి జై స్వరాజ్ పార్టీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరారు. రైతులు, యువకులు, మహిళలు, మేధావులు, వివిధ ఉద్యమకారులు జై స్వరాజ్ పార్టీలో చేరుతున్నట్లు, గ్రామ స్వరాజ్యం, పేదలు లేని సమాజ నిర్మాణం, అందరికీ, విద్య, వైద్యం ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు వివక్ష లేని వ్యవస్థ కోసం జై స్వరాజ్ పార్టీ పని చేస్తోందని కేఎస్ఆర్ గౌడ పేర్కొన్నారు. తనను జై స్వరాజ్ పార్టీ కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షుడు కాసాని శ్రీనివాసరావు గౌడ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కన్వీనర్ వారణాసి మురళి కృష్ణ, కర్నూలు జిల్లా అధ్యక్షుడు మునీంద్రా బాబు తదితరులకు శ్రీనివాస చారి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ నిర్మాణం కోసం తన శక్తి మేరకు కృషి చేస్తానని ఆయన చెప్పారు

## ఉపాధి హామీ క్షేత్ర సహాయకుల జీతాలు చెల్లించండి

**జూలూరుపాడు, జూలై 03 (నవభూమి ప్రతినిధి)-** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో క్షేత్ర సహాయకుల 4 నెలల పెండింగ్ వేతనాలను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఈ జి యస్ ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం మండల అధ్యక్షుడు మూడ్ రమేష్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. గత 20 సంవత్సరాల నుండి ఉపాధిహామీ పథకం లో ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్నామని ఉద్యోగం పైనే మా కుటుంబాలు అన్ని ఆధారపడి జీవిస్తున్నాయని ఆయన తెలిపారు. గత నాలుగు నెలల నుంచి వేతనాలు అందక కుటుంబాలను పోషించలేక చాలా ఇబ్బందికరంగా మారిందని తమ పిల్లలకు పాఠశాలలో ఫీజులు కట్టుకోలేక ఇంట్లో ఖర్చులు కుటుంబాలను పోషించలేక దిక్కుతోచని పరిస్థితిలో ఉన్నామని అన్నారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి పెండింగ్ వేతనాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు

# రెండేళ్లలో 2 లక్షల మంది ఏఐ నిపుణులు

- ఎమర్జింగ్ టెక్నాలజీ కాదు... అవకాశాల గని
- 'మార్పు'ను అందిపుచ్చుకునేలా యువతకు శిక్షణ
- గ్లోబల్ కేపిటల్ ఆఫ్ ఏఐగా తెలంగాణ
- "తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ ప్రారంభోత్సవం"లో మంత్రి శ్రీధర్ బాబు రెండేళ్లలో 2 లక్షల మంది ఏఐ నిపుణులు


- ఎమర్జింగ్ టెక్నాలజీ కాదు... అవకాశాల గని
- మార్పు'ను అందిపుచ్చుకునేలా యువతకు శిక్షణ
- గ్లోబల్ కేపిటల్ ఆఫ్ ఏఐగా తెలంగాణ
- తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు





**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 3:** రెండేళ్లలో రెండు లక్షల మంది తెలంగాణ యువతను అత్యుత్తమ ఏఐ రంగ నిపుణులుగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా అంతర్జాతీయ ప్రమాణాలతో త్వరలోనే ఏఐ యూనివర్సిటీని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. బుధవారం టీ హబ్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశంలో తొలి ఏఐ అనుసంధానిత "తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్(టీజీడెక్స్)"ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "ప్రస్తుతం ఏఐ అంటే కేవలం ఎమర్జింగ్ టెక్నాలజీ మాత్రమే కాదు. మానవ జీవితాలను ప్రభావితం చేసే శక్తి. కొత్తగా ఎన్నో అవకాశాలు సృష్టించింది. ఈ మార్పును అందిపుచ్చుకుని తెలంగాణను గ్లోబల్ క్యాపిటల్ ఆఫ్ ఏఐగా తీర్చి దిద్దేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఆ దిశగా ఇప్పటికే తెలంగాణ ఏఐ స్ట్రాటజీ రోడ్ మ్యాప్ ను రూపొందించుకుని ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది" అని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

**దేశంలో తొలి ఏఐ డేటా ఎక్స్ఛేంజ్...**

"ఏఐను ప్రజలందరూ సమర్థవంతంగా వినియోగించుకునేలా... అనేక సమస్యలకు పరిష్కారం చూపించేలా టీజీడెక్స్ పేరిట డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను జైకా సహకారంతో అందుబాటులోకి తీసుకొచ్చాం. దీని రూపకల్పనలో బెంగళూరు ఐఐఎస్ సీ వ్యూహాత్మక సహకారం అందించింది. ఇది దేశంలో ఏర్పాటైన మొట్టమొదటి ఏఐ డేటా ఎక్స్ఛేంజ్. ఇది కేవలం డేటా ప్లాట్‌ఫామ్ మాత్రమే కాదు. ప్రజాస్వామ్యాత్మకమైన టెక్ పౌరసత్వానికి బలమైన పునాది. ప్రభుత్వ శాఖలు, స్టార్టప్స్, విద్యాసంస్థలు, పరిశోధకులు, యువత అంతా ఒకే వేదికపైకొచ్చి ఎన్నో సమస్యలకు పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు దారి చూపుతుంది. ఇప్పటికే 480కి పైగా డేటాసెట్స్, 3వేలకు పైగా ఏఐ స్టార్టప్స్ ఇందులో భాగస్వామయ్యాయి" అని చెప్పారు.

**ఎవరికీ ప్రయోజనం...**

"టీజీడెక్స్ ద్వారా రైతులకు మేలు చేసే అగ్రిటెక్ స్టార్టప్స్‌కు డేటా లభిస్తుంది. రోగులకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు ఆరోగ్య శాఖకు అవసరమైన ఏఐ మోడల్స్ ను అభివృద్ధి చేయొచ్చు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కి ఉపయోగపడుతుంది. గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దేలా నూతన ఆవిష్కరణలకు దిక్సూచిగా మారుతుంది. పౌర సేవలను సమర్థవంతంగా ప్రజల ముంగిటకు చేర్చేందుకు ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఒకే దగ్గర సమాచారం అంతా అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారాలను కనుగొనేందుకు మార్గం సుగమం అవుతుంది" అని వివరించారు.

**అయిదేళ్లలో 2వేల డేటా సెట్స్...**

"టీజీ డెక్స్ లో రాబోయే అయిదేళ్లలో 2వేల డేటా సెట్స్ ను చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పాలనలో ఏఐ వినియోగానికి పెద్ద పీట వేస్తున్నాం. ఇప్పటికే ప్రభుత్వం ఆధ్వర్యంలో 30 ఏఐ ఆధారిత ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం. త్వరలోనే క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. పాఠశాల స్థాయి నుంచే నిపుణులను తయారు చేసేలా ఏఐ ఆధారిత అకడమిక్ కరిక్యులమ్ ను రూపొందించాం" అని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, ఐటీ సలహాదారు సాయి కృష్ణ, టీ హబ్ సీఈవో కవికృత్, టీ వర్క్ సీఈవో జోగిందర్, జైకా ప్రతినిధులు టాకూచీ ఠాకూరో, యుషి నగానో తదితరులు పాల్గొన్నారు.,

రెండేళ్లలో రెండు లక్షల మంది తెలంగాణ యువతను అత్యుత్తమ ఏఐ రంగ నిపుణులుగా తీర్చిదిద్దాలని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఆ దిశగా అంతర్జాతీయ ప్రమాణాలతో త్వరలోనే ఏఐ యూనివర్సిటీని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామన్నారు. బుధవారం టీ హబ్ లో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో దేశంలో తొలి ఏఐ



అనుసంధానిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్(టీజీడెక్స్)ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. "ప్రస్తుతం ఏఐ అంటే కేవలం ఎమర్జింగ్ టెక్నాలజీ మాత్రమే కాదు. మానవ జీవితాలను ప్రభావితం చేసే శక్తి. కొత్తగా ఎన్నో అవకాశాలు సృష్టించింది. ఈ మార్పును అందిపుచ్చుకుని తెలంగాణను గ్లోబల్ క్యాపిటల్ ఆఫ్ ఏఐగా తీర్చి దిద్దేందుకు మా ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది. ఆ దిశగా ఇప్పటికే తెలంగాణ ఏఐ స్ట్రాటజీ రోడ్ మ్యాప్ ను రూపొందించుకుని ఆ దిశగా వడివడిగా అడుగులు వేస్తోంది" అని ఈ సందర్భంగా ఆయన వివరించారు.

**దేశంలో తొలి ఏఐ డేటా ఎక్స్ఛేంజ్...**

"ఏఐను ప్రజలందరూ సమర్థవంతంగా వినియోగించుకునేలా... అనేక సమస్యలకు పరిష్కారం చూపించేలా టీజీడెక్స్ పేరిట డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ను జైకా సహకారంతో అందుబాటులోకి తీసుకొచ్చాం. దీని రూపకల్పనలో బెంగళూరు ఐఐఎస్ సీ వ్యూహాత్మక సహకారం అందించింది. ఇది దేశంలో ఏర్పాటైన మొట్టమొదటి ఏఐ డేటా ఎక్స్ఛేంజ్. ఇది కేవలం డేటా ప్లాట్‌ఫామ్ మాత్రమే కాదు. ప్రజాస్వామ్యాత్మకమైన టెక్ పౌరసత్వానికి బలమైన పునాది. ప్రభుత్వ శాఖలు, స్టార్టప్స్, విద్యాసంస్థలు, పరిశోధకులు, యువత అంతా ఒకే వేదికపైకొచ్చి ఎన్నో సమస్యలకు పరిష్కారాలను అభివృద్ధి చేసేందుకు దారి చూపుతుంది. ఇప్పటికే 480కి పైగా డేటాసెట్స్, 3వేలకు పైగా ఏఐ స్టార్టప్స్ ఇందులో భాగస్వామయ్యాయి" అని చెప్పారు.

**ఎవరికీ ప్రయోజనం...**

"టీజీడెక్స్ ద్వారా రైతులకు మేలు చేసే అగ్రిటెక్ స్టార్టప్స్‌కు డేటా లభిస్తుంది. రోగులకు మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు ఆరోగ్య శాఖకు అవసరమైన ఏఐ మోడల్స్ ను అభివృద్ధి చేయొచ్చు. విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కి ఉపయోగపడుతుంది. గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ గా తెలంగాణను తీర్చిదిద్దేలా నూతన ఆవిష్కరణలకు దిక్సూచిగా మారుతుంది. పౌర సేవలను సమర్థవంతంగా ప్రజల ముంగిటకు చేర్చేందుకు ప్రభుత్వానికి ఉపయోగపడుతుంది. ఒక్క మాటలో చెప్పాలంటే ఒకే దగ్గర సమాచారం అంతా అందుబాటులో ఉంటుంది. ప్రస్తుతం సమాజం ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పరిష్కారాలను కనుగొనేందుకు మార్గం సుగమం అవుతుంది" అని వివరించారు.

**అయిదేళ్లలో 2వేల డేటా సెట్స్...**

"టీజీ డెక్స్ లో రాబోయే అయిదేళ్లలో 2వేల డేటా సెట్స్ ను చేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. పాలనలో ఏఐ వినియోగానికి పెద్ద పీట వేస్తున్నాం. ఇప్పటికే ప్రభుత్వం ఆధ్వర్యంలో 30 ఏఐ ఆధారిత ప్రాజెక్టులను అమలు చేస్తున్నాం. త్వరలోనే క్వాంటమ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాం. పాఠశాల స్థాయి నుంచే నిపుణులను తయారు చేసేలా ఏఐ ఆధారిత అకడమిక్ కరిక్యులమ్ ను రూపొందించాం" అని చెప్పారు. కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ శాఖ కార్యదర్శి సంజయ్ కుమార్, ఐటీ సలహాదారు సాయి కృష్ణ, టీ హబ్ సీఈవో కవికృత్, టీ వర్క్ సీఈవో జోగిందర్, జైకా ప్రతినిధులు టాకూచీ ఠాకూరో, యుషి నగానో తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చెయ్యండి

### ఎమ్మెల్సీ సత్యం పిలుపు



**కుత్బుల్లాపూర్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి )** సిపిఐ తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభలను ఆగష్టు 19 నుండి 22 వరకు మేడ్చల్ జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలోనిర్వహిస్తున్నామని ఈ మహాసభలకు రాష్ట్రంలోని అన్ని మండలాల నుండి ఎంపిక చేసిన 1000మంది ప్రతినిధులు పాల్గొంటున్నారని రాష్ట్ర మహాసభల విజయవంతం చేయాలనీ దానికి ప్రతి ఒక్కరు సహకరించాల్సిందిగా కోరుతూ నేడు సిపిఐ ఎమ్మెల్సీ సత్యం ఎమ్మెల్సి శంబిపూర్ రాజు ని కలవడం జరిగింది.ఈ సందర్భంగా శంబిపూర్ రాజు ఎమ్మెల్సీ ని శాలువాతో సత్కరించి మహాసభల విజయవంతం కోసం తన వంతుగా సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు యూసఫ్,జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం,మండల కార్యదర్శి స్వామి పాలాభిందల శ్రీనివాస్,సిపిఐ నాయకులువి.శ్రీనివాస్,హరినాథ్,నర్సింహా రెడ్డి,యాదయ్య,జంబూ మాజీ కార్పొరేట్పర్ సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ నిషేధిద్దాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

### మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** జులై 3న అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ రహిత దినోత్సవం జరుపుకుంటారు. అంతర్జాతీయ ప్లాస్టిక్ బ్యాగ్ ఫ్రీ డే అని కూడా అంటారు. ఈ సందర్భంగా పున్నారెడ్డి ప్లాస్టిక్ ర రహిత సమాజం కొరకు జ్యూట్ బ్యాగులను డిస్ట్రిబ్యూట్ చేయడం జరిగినది ప్రతి ఒక్కళ్ళు కూడా మార్కెట్ కి వెళ్లేటప్పుడు జ్యూట్ బ్యాగులు తీసుకొని వెళ్ళాలని కోరుకోవడం జరిగింది. ప్లాస్టిక్ కాలుష్యం వల్ల పర్యావరణానికి కలిగే హాని గురించి అవగాహన కల్పించడానికి, ప్లాస్టిక్ సంచులను వాడోద్దన్నారు

# మంత్రి తుమ్మలను కలిసిన ముదిరాజ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి స్వామి

**కుత్బుల్లాపూర్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు తమ్మల నాగేశ్వరరావుని ఈరోజు మర్యాదపూర్వకంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభరాష్ట్ర కార్యదర్శి గుమ్మడి గుమ్మడి స్వామి ముదిరాజ్ ఆధ్వర్యంలో మంత్రి ఛాంబర్ లో కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ ముదిరాజ్ మహాసభ సభ్యులు గుమ్మడి మధుసూదన్ రాజు పెంటయ్య రమేష్ నరేందర్ నరసింహ వెంకటేష్ చెన్నయ్య ముదిరాజ్ శివ నరసింహ సూర్యనారాయణ బంధుమిత్రులతో కలవడం జరిగింది



# కళాకారుల జీవితాలతో ఆడుకుంటున్న కల్చరల్ డైరెక్టర్

# జూలై 7 నుండి ఆమరణ నిరాహార దీక్ష

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై3 :** ఉద్యమ నిరుద్యో కళాకారులకు కళాభివందనాలు గత 11 సంవత్సరాలుగా నడుస్తున్న ఉద్యమానికి చీడపురుగు రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ వ్యవహరిస్తున్నాడని తెలంగాణ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏ వెంకటేశ్వర్లు ఆరోపించారు. గురువారం నాడు ఏసీ గార్డ్‌లో ఆయన పాత్రికేయలతో మాట్లాడుతూ ఎందుకంటే టిఆర్ఎస్ గవర్నమెంట్ ఉన్నప్పుడు సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ముఖ్యమంత్రి కేసీఆర్ కి 362 నిరుద్యోగ కళాకారుల లిస్టు పంపివ్వడం జరిగింది అది సెక్రటేరియట్ నుండి మామిడి హరికృష్ణకి రావడం జరిగింది దానికి ఆయన ఇలాంటి నివేదిక పంపించలేదని ఆయన విమర్శించారు ఒక సంవత్సరం తర్వాత మళ్లీ ఉద్యమం ఉధృతంగా జరుగుతున్న తరుణంలో ప్రణాళిక ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్ కుమార్ కి కలిస్తే ఆయన కూడా 362 లిస్టు టైపు కొట్టి ముఖ్యమంత్రిపేసికి పంపించడం జరిగింది ఆ ఫైల్ కూడా సంస్కృతిక శాఖ కు రావడం జరిగింది దానికి కూడా ప్రభుత్వానికి ఏ నివేదిక పంపించలేదని విమర్శించారు ఎన్నోసార్లు ఆయనను కలిసిన. ఫలితం లేకుండా పోయింది. ఆయనకు కమిషన్ల మీద ఉన్న శ్రద్ధ నిరుద్యోగ కళాకారుల పైన లేదు చివరిగా కెసిఆర్ కూతురు ఎమ్మెల్సీ కవిత కి నిరుద్యోగ కళాకారుల మందిరం కలవడం జరిగింది ఆమె 482 కళాకారుల లిస్టు పాటు ఆమె లెటర్ ప్యాడ్ మీద గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్‌కి పంపించడం జరిగింది ముఖ్యమంత్రి నుండి ఫైలు సెక్రటేట్లో మాధవి మేడం దగ్గరికి అక్కడినుండి సాంస్కృతిక శాఖ కు రావడం జరిగింది ఆ ఫైలు కూడా ప్రభుత్వానికి నివేదిక పంపించకపోవడ మే.కాక ఎప్పుడో పంపించానని అబద్ధాలాడి నిరుద్యోకలాకారుల బతుకులతో ఆడుకున్న చరిత్ర మామిడి హరికృష్ణ ది ఆయనకు కమిషన్ల కక్కుర్తి తప్ప కళాకారులపై ప్రేమ ఏ నాడు లేదు... ఈ ప్రభుత్వ ఉద్యోగి అయినా మూడు సంవత్సరాలు లేదా ఐదు సంవత్సరాల వరకు బదిలీ అవుతారు కానీ ఈయన 10 సంవత్సరాలు గడిచిన బదిలీ కాకుండా అదే సీట్లో కూర్చొని చక్రం తిప్పుతున్నాడని. ఆయన ఆరోపించారు.కానీ ఇప్పుడు మన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చి మన నిరుద్యోగ కళాకారుల గురించి ఆలోచించి ఒక కమిటీ వేయడం జరిగింది చాలా సంతోషం కళాకారుల బతుకులు వెలుగులు నిండుతాయన్న ఆనందం అందరిలో ఉన్నది కానీ ఈ డైరెక్టర్ .ఉన్నంతకాలం మన నిరుద్యోగ కళాకారులకు అన్యాయమే జరుగుతుంది. హైకోర్టు తీర్పునే దిక్కరించి నోటిఫికేషన్ వేసినట్టే వేసి మళ్లీ పాత కళాకారులకే ఉద్యోగాలు ఇచ్చిన ఘనత మామిడి హరికృష్ణ ది. ఇప్పటికీ ఆయన దృష్టి ఆంధ్ర సినిమా వాళ్ళ మీదనే ఉంటుందని ఆయన విమర్శించారునిరుద్యోగ కళాకారుల పైన ఆయనకు ఎలాంటి ప్రేమ ఉండదు కనుక ఏ అధికారి అయినా మూడు సంవత్సరాల కంటే ఎక్కువ ఉండకూడదు ఈయన 10 సంవత్సరాలైనా ఆయనకు బదిలీ అనేది లేదు ఆయన బదిలీ అయ్యేవరకు హైకోర్టులో వేసి.ఏడవ తారీఖు సోమవారం నుండి రవీంద్ర భారతిలోనే ఆమరణ నిరాహార కూర్చోవడం జరుగుతుందని ఆయన తెలిపారు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మద్దెల నర్సింలు పాల్గొన్నారు

# హైదరాబాద్ నుంచి గ్రామాల వరకూ అభివృద్ధి రోడ్ల ద్వారా

# మంత్రి కోమటిరెడ్డి సమీక్షలో కీలక నిర్ణయాలు

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- రాష్ట్ర వ్యప్తంగా ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించాము

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 3:** 3గంటలకు పైగా కొనసాగిన సమీక్ష, ట్రాఫిక్ ఇబ్బంది ఉన్న రోడ్లకు మొదటి ప్రియార్టీ, హామ్ మోడల్ లో రోడ్ల నిర్మాణం జరపాలని నిర్ణయించాం, మా ప్రభుత్వం వచ్చాక 6500కోట్లు రూరల్ రోడ్స్ టెండర్లు పిలిచాం, రోడ్స్ నిర్మాణం జరుగుతుంది పెండింగ్ రోడ్స్ పూర్తి చేయాలని నిర్ణయించాం, తెలంగాణ లో మాశాఖ రోల్ మోడల్ గా ఉండేలావచర్యలు చేపట్టాం, పెండింగ్ ప్రమోషన్స్, పోస్టింగ్స్ ఇచ్చాం రోడ్లు మాకోసం,కాంట్రాక్టర్ల కోసం కాదు ప్రజల కోసం దేశంలోనే తెలంగాణ రోల్ మోడల్ గా ఉండేలా రోడ్ల నిర్మాణం చేపడుతాం రూరల్ రోడ్లన్ని రానున్న 3ఏండ్లలో పూర్తిచేస్తాం రోడ్డు ప్రమాదాల్లో మన రాష్ట్రంలో మరణాల సంఖ్య ఎక్కువ ఉంది రోడ్డు సేఫ్టీ కింద బ్లాక్ స్పాట్స్ గుర్తించి పనులు జరుపుతున్నాం సిఎం రోడ్లకు మొదటి ప్రియార్టీ ఇస్తామన్నారు సిఎం రేవంత్ కి ధన్యవాదాలు చిన్న కాంట్రాక్టర్ల పెఃడిగ్ బిల్స్ ఈనెలలో చెల్లిస్తాం రీజనల్ రింగ్ రోడ్డు విషయంలో ప్రధానిని, గడ్కారీ ని త్వరలో కలుస్తాం ఆరులైన్ల రోడ్డు కోసం త్వరలో క్యాబినెట్ అమోదం లభిస్తుంది టెండర్ ప్రక్రియ వేగవంతం చేసే విధంగా చర్యలు తీసుకుంటాం ఓఆర్ఆర్ నిర్మాణం కాంగ్రెస్ రాజశేఖరరెడ్డి హయాంలో పూర్తి చేశాం ఆర్ ఆర్ ఆర్ తో హైదరాబాద్ రూపురేఖలే మారిపోతాయి మూడేండ్లలో ఆర్ ఆర్ ఆర్ పూర్తిచేస్తాం హ్యామ్ రోడ్స్ సిఎం గార సమావేశంలో సలహా తీసుకొని త్వరలో టెండర్స్ పిలుస్తాం

# పైరసీపై కఠిన చర్యలు

- ఎఫ్‌డీసీ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు
- సినిమా ఇండస్ట్రీ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి - ఎఫ్.డి.సి చైర్మన్ దిల్ రాజు





**హైదరాబాద్, నవభూమి ప్రతినిధి జూలై 3:** సినీ పరిశ్రమలో పైరసీని అరికట్టేందుకు కఠిన చర్యలు చేపడుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఫిల్మ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దిల్ రాజు తెలిపారు. ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్ ప్రియాంకతో కలిసి సమాచార శాఖ ఎఫడిసి బోర్డు రూమ్ లో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే ఉప ముఖ్యమంత్రితో పలు కీలక సమావేశాలు నిర్వహించామని, సినిమా ఇండస్ట్రీ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమగ్ర కార్యాచరణను సిద్ధం చేస్తున్నామని ఆయన తెలిపారు. అవసరమైతే నూతన నిబంధనల రూపకల్పన కూడా చేస్తామని అయన వెల్లడించారు. ఎఫ్‌డీసీ నోడల్ ఏజెన్సీగా , ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సైబర్ సెల్, పోలీస్ శాఖల ప్రతినిధులతో కమిటీ ఏర్పాటు చేసి, సినిమా షూటింగ్‌లకు ఆన్లైన్ అనుమతుల ప్రాసెస్‌తో పాటు వీడియో పైరసీ నియంత్రణకు కఠిన చర్యలు తీసుకుంటామని దిల్ రాజు పేర్కొన్నారు. సినీ పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందరం కలిసి ఈ రంగాన్ని ముందుకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన ఈ సందర్భంగా కోరారు. ఎఫ్‌డీసీ ఎండీ సిహెచ్. ప్రియాంక మాట్లాడుతూ సినిమా జర్నలిస్టుల అక్రిడిటేషన్ అంశంపై సమీక్ష జరిపి, సాధ్యసాధ్యాలపై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఇండస్ట్రీ సమస్యలపై ఎవరైనా తమ దృష్టికి తీసుకువస్తే, వాటి పరిష్కారానికి తప్పకుండ తాము కృషి చేస్తామని ఆమె హామీ ఇచ్చారు

# బాలానగర్ నాలా ఆక్రమణలు తొలగించాలి

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం
- క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్
- గత బీఆర్ఎస్ పాలనలో నాలాలు, చెరువులపై అక్రమ కబ్జాలకు ప్రోత్సాహం ఇచ్చారు





**కూకట్ పల్లి, జూలై 3, (నవభూమి ప్రతినిధి):** బాలానగర్ నాలాలపై జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తక్షణమే తొలగించాలని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. ఆయన ఫిర్యాదుల మేరకు హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గురువారం బాలానగర్ నాలాను పరిశీలించారు. సాయినగర్, వినాయక్ నగర్, చెరబండ రాజు నగర్ ప్రాంతాల్లో క్షేత్ర స్థాయిలో పర్యటించిన ఆయన, అక్రమ నిర్మాణాలపై తక్షణ చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ…గత బీఆర్ఎస్ పాలనలో పెద్ద ఎత్తున నాలాలు, చెరువులపై అక్రమ కబ్జాలకు ప్రోత్సాహం ఇచ్చారన్నారు. వర్షాకాలంలో ఈ ఆక్రమణల కారణంగా కళ్యాణ్ నగర్, రాజు కాలనీ, ఫతే నగర్ ప్రాంతాలు ముంపుకు గురవుతున్నాయని తెలిపారు. అప్పటి మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్, కలెక్టర్, కమిషనర్లకు అనేక విజ్ఞప్తులు చేసినా పట్టించుకోలేదని తీవ్రంగా విమర్శించారు. నాలాలపై ఏర్పడిన ఆక్రమణలను పూర్తిగా తొలగించి ప్రజలకు శాశ్వతంగా వరద భయం నుండి విముక్తి కలిగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నాలా వల్ల ఇళ్లలోకి నీళ్లు చేరుతున్నాయని, మునుగుతున్న కాలనీల వాసులు తీవ్రంగా అన్?తరించుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ పరిశీలనలో ఏఎంసి చైర్మన్ పుష్పా రెడ్డి, డివిజన్ అధ్యక్షులు మధు గౌడ్, పులి శ్రీకాంత్ పటేల్, యూగేందర్ రెడ్డి, ఆకుల నరేందర్, పులి శివకుమార్ గౌడ్, మధు మోహన్, భరత్, కళ్యాణ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు యూసఫ్ భాయ్, మహిళా అధ్యక్షురాలు రేణుక, మహేందర్, శేఖర్ గజానంద్, జల్లా శివ, సాయి భారతి, రవి గౌడ్, సదా గౌడ్, శ్రీకాంత్ గౌడ్, రామ్మోహన్, అనిల్, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట ప్రజా సమస్యలపై మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ వినతిపత్రం



**కుత్బుల్లాపూర్ – జూలై 3:(నవభూమి ప్రతినిధి)** బిజెపి నిజాంపేట అధ్యక్షులు బిక్షపతి యాదవ్ ఆధ్వర్యంలో నిజాంపేట్ లోని పలు సమస్యలను ఎంపి ఈటల రాజేందర్ గారితో చర్చించి వారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఈ సమస్యల పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని ఎంపీ నిధుల కింద కొన్ని పనులను పూర్తి చేస్తామని వారు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా జనరల్ సెక్రెటరీ గిరివర్ధన్ రెడ్డి ,ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దాసి నాగరాజు , జిల్లా కౌన్సిల్ మెంబర్ రచ్చ చక్రధర్, బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్ , జనరల్ సెక్రెటరీ సచిన్, ట్రెజరర్ శ్రీనాథ్ , సెక్రెటరీ బాబు చౌదరి,సురేష్ , ఐటీ సెల్ కన్వీనర్ కిషన్, ఎక్స్ సర్వీస్ సెల్ కన్వీనర్ ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు

# మూసాపేట్‌లో మొహరం వేడుకలకు బండి రమేష్‌కు ఆహ్వానం



**కూకట్ పల్లి, జూలై 3, (నవభూమి ప్రతినిధి):** మొహరం పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ శనివారం మూసాపేట్‌లో నిర్వహించనున్న ప్రత్యేక వేడుకలకు తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) ఉపాధ్యక్షులు, కూకట్పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్‌ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వేడుకల నిర్వాహకులలో ఒకరైన మహమ్మద్ ఇక్బాల్ గారు బండి రమేష్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ప్రత్యేక ఆహ్వానం అందజేశారు. కార్యక్రమానికి బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కూకట్పల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సలీం, యూత్ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ నేతలు, స్థానికులు ఈ వేడుకలు సామాజిక సమైక్యతకు ప్రతీకగా నిలవాలని ఆకాంక్షించారు.

# వివేకానంద నగర్ డివిజన్‌లో యువతకు క్రీడా కిట్ల పంపిణీ

- పీఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ శ్రీకాంత్ చేతుల మీదుగా పంపిణీ



**కూకట్‌పల్లి, జూలై 3, (నవభూమి ప్రతినిధి):** వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని వివిధ కాలనీల యువత కోసం క్రీడా సామగ్రిని పీ ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి పంపిణీ చేశారు. వివేకానంద నగర్, ఈనాడు కాలనీ, మాధవరం కాలనీ, సప్తగిరి కాలనీ, ఆర్‌కే స్ట్రీట్, వెంకటేశ్వర నగర్ 33, 34, 35 బ్లాక్స్, శాంతినగర్, రామకృష్ణనగర్, కమల ప్రసన్ననగర్, పరీక్షపుల్లర్స్ కాలనీల యువతకు వాలీబాల్, షటిల్, క్యారమ్ బోర్డులు, చెస్ బోర్డులు వంటి క్రీడా కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా పీ ఏ సి చైర్మన్ గాంధీ గారు మాట్లాడుతూ… యువత తమలో ఉన్న ప్రతిభను సద్వినియోగం చేసుకొని, క్రీడల ద్వారా తమ ప్రతిభను మెరుగుపరచుకొని, తమ భవిష్యత్తును నిర్మించుకోవాలి. క్రీడలవల్ల శారీరక శ్రమతో పాటు మానసిక ఉల్లాసం లభిస్తుంది. ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమని పేర్కొన్నారు. మీరు ఎంచుకున్న రంగంలో పట్టుదలతో ముందుకు సాగితే విజయాలు ఖచ్చితంగా మీవే అవుతాయి. ప్రతిభకు పేదరికం అడ్డుకాదని గాంధీ యువతను ఉద్దేశించి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సంజీవ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, హరినాథ్, ఎం.డి. ఇబ్రహీం, రాంచందర్, శ్రీనివాస్ రెడ్డి, పురెందర్ రెడ్డి, చంద్రమోహన్ సాగర్, లింగయ్య, శేఖర్, మోజేశ్, లక్ష్మీనారాయణ, దయాసాగర్, మల్లయ్య, అనంత రెడ్డి, మురళి పాల్గొన్నారు

# మేడిపల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడిగా సాగర్ రెడ్డి



**ఉప్పల్ –నవభూమి–** మేడిపల్లి మండల జర్నలిస్టుల సంక్షేమం కోసం శక్తి వంచన లేకుండా పని చేస్తానని మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు సైరెడ్డి సాగర్ రెడ్డి అన్నారు. గురువారం మేడిపల్లి మండల ప్రెస్ క్లబ్ కార్యాలయంలో జరిగిన కార్యవర్గ ఎన్నికల్లో ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా సాగర్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం,జర్నలిస్టుల వృత్తి నైపుణ్యం పెంపుదల గురించి తన వంతుగా కృషి చేస్తానని అన్నారు.

# కరుణాకర్ రెడ్డికి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని విద్యార్థి సంఘాల విజ్ఞప్తి

- ప్రొఫెసర్ కోదండరాంను కలిసి తీర్మానం కాపీ సమర్పణ



**కూకట్‌పల్లి, జూలై 3 (నవభూమి ప్రతినిధి) :** తెలంగాణ జన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంను జేఏసీయూహెచ్ విద్యార్థి సంఘాల ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాలు కలిసి తీసుకున్న తీర్మానం ప్రతిని అందజేశారు. ఈ తీర్మానంలో తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన జేఏసీయూహెచ్ విద్యార్థి నాయకుడు డా. శాదగొండ కరుణాకర్ రెడ్డికు రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరాలని ప్రొఫెసర్ కోదండరాంను కోరారు. ఉద్యమ నాటి పరిస్థితులు, నాయకత్వ లక్షణాలు, ఉద్యమానికి ఇచ్చిన త్యాగాలను దృష్టిలో పెట్టుకొని కరుణాకర్ రెడ్డి ఈ పదవికి పూర్తిగా అర్హుడు అని పేర్కొన్నారు. విషయంపై స్పందించిన కోదండరాం మాట్లాడుతూ…ఈ అంశాన్ని ప్రభుత్వ స్థాయిలో తీసుకెళ్లి నా వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే నామినేటెడ్ పదవుల కేటాయింపులో డా. కరుణాకర్ రెడ్డికి తాను సంపూర్ణ మద్దతు ఇస్తానని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విద్యార్థి సంఘాల నేతలు అంబటి విశ్వజ్ఞ, అశోక్ గౌడ్, భాను ప్రకాష్ నాయక్, ఎర్రవల్లి జగన్, తిరుపతి తేజ పాల్గొన్నారు.

## నాచారాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్ -నవభూమి:** నాచారంనీ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.గురువారం 70 లక్షల రూపాయల నిధులతో స్థానిక కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ తో కలిసి సిమెంట్ రోడ్డు నిర్మాణ పనుల కు సావర్కర్ నగర్ రోడ్ నెంబర్ 3,ఎరుకల బస్తి శ్రీరామ్నగర్,శ్రీనగర్ కాలనీ పార్కు ల్లో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## కూకట్‌పల్లి ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన రవికిరణ్ రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నేతలు

### నూతన ఏసీపీకి శుభాకాంక్షలు తెలిపిన నిజాంపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు



**కుత్బుల్లాపూర్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** నూతనంగా బాధ్యతలు స్వీకరించిన కూకట్ పల్లి ఏసీపి రవి కిరణ్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కోలన్ గోపాల్ రెడ్డి , రమేష్ యాదవ్ లక్ష్మా రెడ్డి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మంత్రి పదవిలో రెడ్లకు చోటు లేదన్న ఖర్గే వ్యాఖ్యలు, అలిగి బయటకు వచ్చిన ఎమ్మెల్యేలు

### మల్రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డి సమావేశం నుండి బయటికి వచ్చిన విషయం రాజకీయంగా చర్చనీయాంశం

**మేడ్చల్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** మంత్రి పదవి ఆశించిన ఎమ్మెల్యేలతో మాట్లాడుతున్న ఖర్గే. ప్రేమ్ సాగర్ రావు కు మంత్రి పదవిలో చోటు కల్పించలేమని తేల్చి చెప్పిన ఖర్గే. మంత్రివర్గంలో రెడ్లకు స్థానం ఉండకపోవచ్చుఅని చెప్పడంతో అలిగి బయటికి వచ్చిన మల్ రెడ్డిరంగారెడ్డి .రామ్మోహన్ రెడ్డి. సమావేశానికి రాలేకపోతున్నానని తెలిపిన విప్ ఆది శ్రీనివాస్. తనకి కాల్ రాలేదని తెలిపిన రాజగోపాల్ రెడ్డి.

## రేంజర్ శ్రీనివాసరావును సత్కరించిన మాజీ జెడ్పిటిసి పైడి

**దమ్మపేట జులై 3 నవభూమి:** దమ్మపేట మండలానికి ప్రమోషన్ పై నూతన రేంజర్ గా నియమితులైన శ్రీనివాసరావు ను గురువారం సత్కరించిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, కొయ్యల అచ్యుతరావు, ఫారెస్ట్ డి ఆర్ ఓ జుజ్జునూరి జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## టిఎక్స్ హాస్పిటల్స్‌లో అరుదైన గర్భధారణ కేసులో తల్లి,ఇద్దరు శిశువుల ప్రాణాలను కాపాడిన వైద్యులు

- ప్లసెంటా పెర్క్రేటా,బ్లాడర్ ఇన్వేజన్,ట్విన్ ప్రెగ్నెన్సీ కలగలిపిన అత్యంత సంక్లిష్టమైన కేసును విజయవంతంగా నిర్వహించిన బంజారాహిల్స్ టిఎక్స్ హాస్పిటల్స్ టీం





**ఉప్పల్ -నవభూమి:** బంజారాహిల్స్ లోని టిఎక్స్ హాస్పిటల్స్ లో వైద్యులు అరుదైన,ప్రాణాంతక గర్భధారణ సమస్యను విజయవంతంగా నిర్వహించి ఒక తల్లి మరియు ఆమె ఇద్దరు శిశువుల ప్రాణాలను కాపాడారు. ఈ కేసులో ప్లసెంటా పెర్క్రేటా అనే తీవ్రమైన సమస్య కనిపించింది,ఇది ప్లసెంటా గర్భాశయాన్ని దాటి మూత్రాశయం మరియు సర్విక్స్ (గర్భాశయ ముఖం) వరకు పెరిగి వెళ్లే అరుదైన పరిస్థితి,ఆయేషా సిద్ధికా (29), జహీరాబాద్‌కు చెందినవారు, 28 వారాల గర్భంతో డీసీడీఏ ట్విన్ బిడ్డలతో తరచూ రక్తస్రావంతో బాధపడుతూ టిఎక్స్ హాస్పిటల్స్ కు చేరారు,గతంలో ఆమెకు రెండు సిజేరియన్ డెలివరీలు గర్భాశయంపై సర్జరీ జరగడంతో పరిస్థితి అత్యంత క్లిష్టంగా మారింది. మొదట అల్ట్రాసౌండ్‌లో అనుమానాస్పద ప్లసెంటా సమస్యలు కనిపించగా, ఎంఆర్ఐ స్కాన్ ద్వారా గ్రేడ్ ఐవి ప్లసెంటా ప్రీవియా మరియు ప్లసెంటా పెర్క్రేటా నిర్ధారణ అయింది ০ ప్లసెంటా పూర్తిగా గర్భాశయాన్ని కవర్ చేస్తూ మూత్రాశయం లోపలకి కూడా,ప్రవేశించింది, ప్రపంచవ్యాప్తంగా అరుదైన పరిస్థితి,ట్విన్ ప్రెగ్నెన్సీ ం ప్లసెంటా పెర్క్రేటా ం బ్లాడర్ ఇన్వేజన్ కలిపిన పరిస్థితి ప్రపంచవ్యాప్తంగా ప్రతి 50,000 గర్భధారణల్లో ఒక్కసారి మాత్రమే జరుగుతుంది,ఒక నిర్ణయాత్మక చర్య మూడు ప్రాణాల రక్షణ మొదటగా, రక్తస్రావాన్ని నియంత్రించేందుకు డాక్టర్ అవినాష్ దాల్ (సీనియర్ కన్సల్టెంట్ వాస్కులర్ సర్జన్), క్యాథ్ ల్యాబ్‌లో రెండు కామన్ ఇలియాక్ ఆర్టరీల్లో బాలూన్ క్యాథెటర్‌లు వేశారు,ఆపై,డాక్టర్ శృతి పలకొళ్ల డాక్టర్.సుధ ఎస్ (గైనకాలజీ అబ్‌స్టెట్రిక్స్ కన్సల్టెంట్లు) శస్త్రచికిత్స ప్రారంభించారు,ప్లసెంటా పూర్తిగా కవర్ చేసిన గర్భాశయం పై కత్తిరించడం కూడా ప్రమాదకరం, అందుకే రియల్‌టైమ్ అల్ట్రాసౌండ్ సహాయంతో సురక్షితమైన స్థలంలో ఖచ్చితమైన కోత చేశారు,ఒక 1 కిలో పురుష శిశువు, మరియు 760 గ్రాముల ఆడ శిశువు విజయవంతంగా జన్మించారు,వెంటనే బాలూన్‌లను వేగంగా వాపింపజేసి రక్తస్రావాన్ని నియంత్రించారు, సిజేరియన్ హిస్టరెక్టమీ (గర్భాశయ తొలగింపు) నిర్వహించబడింది,ప్లసెంటా మూత్రాశయాన్ని ఆక్రమించడంతో, దాదాపు 20% బ్లాడర్ టిష్యూను రిపేర్ చేయాల్సి వచ్చింది,ఇది డాక్టర్ హిదాయతుల్లా (సీనియర్ కన్సల్టెంట్ యూరాలజీ) చురుకైన పర్యవేక్షణలో, డాక్టర్.రాజేష్ మద్దతుతో, విజయవంతమైంది,అంతేకాక,. డాక్టర్ డివిఎల్ నారాయణ రావు (సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ) డాక్టర్. అనిల్ జంపాని (కన్సల్టెంట్ సర్జన్) జీ.ఐ (గ్యాస్ట్రోఇంటెస్టినల్) అత్యవసర పరిస్థితుల కోసం బ్యాకప్‌గా సిద్ధంగా ఉన్నారు,ఇదొక అధిక ప్రమాద స్థితిలో కీలకమైన ప్రణాళిక భాగం,శస్త్రచికిత్స సమయంలో మరియు తర్వాతి ఐసీయూ సంరక్షణను డాక్టర్. ఏడుకొండలు (సీనియర్ కన్సల్టెంట్ అనస్థీషియా, క్రిటికల్ కేర్) డాక్టర్ సందీప్ (కన్సల్టెంట్ అనస్థీషియా క్రిటికల్ కేర్) గార్లు ఎంతో నిబద్ధతతో నిర్వహించారు,తల్లి పిల్లలు ఆరోగ్యంగా బయటపడి ఆశగా వెలిగిన కుటుంబం,ఈ ఆపరేషన్ అనంతరం 10 రోజుల పాటు పర్యవేక్షణ తర్వాత, జూన్ 28న ఆయేషా గారిని ఆరోగ్యంగా డిశ్చార్జ్ చేశారు.ఇది కేవలం ఒక ఆపరేషన్ కాదు, మేము ఒక తల్లిని, రెండు పసిపిల్లలను ఒక కుటుంబాన్ని తిరిగి జీవితం వైపు తీసుకెళ్లిన ఘట్టం" అన్నారు.డాక్టర్ శ్రీకాంత్ వొడ్నాల, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, టిఎక్స్ హాస్పిటల్స్, నేపథ్యంలో ఉన్న విశేషమైన నేతృత్వం,ఈ వైద్య విజయం సాధ్యపడటానికి క్రింది నాయకత్వ బృందం కీలకంగా నిలిచింది,డాక్టర్ ,కీర్తికారెడ్డి ఛైర్మన్,డాక్టర్ దీపక్ రాజు మేనేజింగ్ డైరెక్టర్ రవీంద్ర రెడ్డి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీకాంత్ వొడ్నాల చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్. నవ్య యూనిట్ హెడ్, టిఎక్స్ హాస్పిటల్స్ ,బంజారాహిల్స్,హైదరాబాద్‌లోనే అత్యాధునిక మాతృత్వ సేవలు, అత్యవసర వైద్యసహాయం అందుబాటులో ఉందని ఈ విజయం నిరూపిస్తోందని టిఎక్స్ హాస్పిటల్స్ మేనేజ్‌మెంట్ టీం. అన్నారు

## రాష్ట్ర ప్రభుత్వ సాంస్కృతిక శాఖ సలహాదారుడు దరువు అంజన్నకు సన్మానం

- సన్మానించినప్రజా,జర్నలిస్టు,విశ్వకర్మ సంఘాలు
- ప్రభుత్వానికి నిబద్ధుడనై పనిచేస్తా-దరువు అంజన్న







**కుత్బుల్లాపూర్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా సేవకుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దరువు అంజన్న ను సాంస్కృతిక శాఖ సలహాదారునిగా నియమించడం పట్లపలు ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేశాయి,ఈ సందర్భంగా దరువు అంజన్నను శాలువాతో సత్కరించి ఆయన చేసిన సేవలను మునుముందు చేయబోయే సేవలను గుర్తు చేశారు, గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోక పోయినా కాంగ్రెస్ప్రభుత్వం మాత్రం ఉద్యమకారులను ప్రజాకళాకారులను గుర్తించడం హర్షించదగ్గ విషయమని అన్నారు, జగద్గిరిగుట్టలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ ఆధ్వర్యంలో, జగద్గిరిగుట్ట బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో జర్నలిస్ట్ ఎమ్మార్పీఎస్ సిపిఐ సంఘాల నాయకులు, గాజులరామారంలో విశ్వకర్మ విజ్ఞాన సమితి నాయకులు అంజన్నను సత్కరించారు. ,వైద్యరత్న సత్యనారాయణ, హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ వ్యవస్థాపకులు విజయ్, సాజిద్ ఎన్ ఎస్ యూ ఐ నాయకులు సాయి పంతులు, నవీనాచార్యులు, శివాజీ, సెల్వరాజ్ శ్యామ్, జర్నలిస్ట్ నాయకులు డప్పు రామస్వామి, తొండ వెంకట్ బాలరాజు సాయిరాజ్ మల్లేష్ రమేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు దుర్గన్న, విశ్వకర్మ సేవా సంఘం నాయకులు బ్రహ్మానంద చారి,కృష్ణ చారి, కళాకారుడు తాండూర్ కేశవులు పాల్గొన్నారు

## కాంగ్రెస్ నాయకులు కొలనుకు తిరుపతి ప్రసాదాన్ని ఇచ్చిన శ్రీనివాస్



**కుత్బుల్లాపూర్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** రాజీవ్ గృహకల్ప నివాసులు శ్రీనివాస్ ఆటో తిరుపతి వెళ్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని ఈరోజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శ్రీ కొలన్ శ్రీనివాస్ రెడ్డి నిలి మర్యాదపూర్వకంగా కలిసి ప్రసాదం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌస్, రమణ బాబు, శివ నాగరాజు యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మేడ్చల్ నూతన తహసిల్దార్‌గా భూపాల్ బాధ్యతల స్వీకరణ



**మేడ్చల్, - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** మేడ్చల్ మండల నూతన తహసిల్దార్ గా వి. భూపాల్ బాధ్యతలను చేపట్టారు. సంగారెడ్డి జిల్లా న్యాలకల్ మండలం తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న ఆయనను మేడ్చల్ మండల తహసిల్దార్ గా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇదిలా ఉండగా, మేడ్చల్ తహసిల్దార్ గా బాధ్యతలు చేపట్టిన వి. భూపాల్ గతంలో బాచుపల్లి, కుత్బుల్లాపూర్ దుండిగల్ తహసిల్దార్ గా, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యాలయంలో పలు సెక్షన్లకు ఇంచార్జిగా పనిచేసే ఎన్నికల విధుల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా న్యాలకల్ మండలంలో విధులు నిర్వహించి ఉన్నతాధికారుల, ప్రజల మన్నలను పొందారు

## అర్హులైన ప్రతీ ఒక్కరూ సీఎం సహాయనిధిని సద్వినియోగం చేసుకోవాలి

**మాజీ కార్పొరేటర్ కెఎం. గౌరీష్**



**కుత్బుల్లాపూర్- జూలై 3(నవభూమి ప్రతినిధి)** డివిజన్ ఎన్.టీ.ఆర్ నగర్ కు చెందిన బాణాల ప్రమీల (32) భర్త రామ్ కుమార్ అనారోగ్య సమస్యతో బాధపడుతున్న విషయాన్ని స్థానిక పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ వెంటనే స్పందించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి 1.00 లక్ష రూపాయలను మంజూరు చేయించగా ఈరోజు కుత్బుల్లాపూర్ డివిజన్ కార్పొరేటర్ కార్యాలయం నందు మాజీ కార్పొరేటర్ కెఎం.గౌరీష్ చేతులమీదుగా బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసి చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.అనారోగ్య సమస్యతో బాధపడుతూ మెరుగైన చికిత్సకై ఎదురుచూస్తున్న ప్రతి ఒక్క నిరుపేద లబ్ధిదారుడుఈఎల్ఓసిసదుపాయాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు నార్లకంటి బాలయ్య, సదానంద్ చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎక్సారో టైల్స్ 5 మెగావాట్ల డీసీ సౌర ప్రాజెక్ట్ ప్రకటన

■ సంవత్సరానికి రూ.5.67 కోట్లు ఇంధన ఖర్చు ఆదా లక్ష్యం

**హైదరాబాద్, జూలై 03(నవభూమి):** భారతదేశంలో ప్రముఖ విట్రిఫైడ్, గ్లేజ్డ్ టైల్స్ తయారీ సంస్థలలో ఒకటైన ఎక్సారో టైల్స్ లిమిటెడ్ (బిఎస్ఈ: 543327, ఎన్ఎస్ఈ: ఎక్సారో) గుజరాత్‌లోని ఇదార్ సమీప గోరోల్ గ్రామంలో 5 మెగావాట్ల డీసీ సామర్థ్యం గల సౌర విద్యుత్ ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్, తలోడ్‌లోని కంపెనీ తయారీ యూనిట్ కోసం క్యాప్టివ్ వినియోగం కోసం ఏర్పాటు చేయబడుతోంది. ప్రస్తుతానికి సంవత్సరానికి 21 మిలియన్ విద్యుత్ యూనిట్లు వినియోగిస్తున్న యూనిట్, ఈ సౌర ప్రాజెక్ట్ ద్వారా వార్షికంగా రూ.5.67 కోట్ల వరకు ఇంధన వ్యయాన్ని తగ్గించనుంది.

ఇది సుమారు 30 శాతం శక్తి ఖర్చు తగ్గింపును సూచిస్తుంది. "ఈ సౌర విద్యుత్ ప్రాజెక్ట్ ద్వారా వ్యాపార కార్యకలాపాలను స్థిరత్వ లక్ష్యాలతో అనుసంధానించాలన్న మా సంకల్పం మరింత బలపడుతుంది. 2008లో స్థాపించబడిన ఎక్సారో టైల్స్ లిమిటెడ్, అహ్మదాబాద్‌లో ప్రధాన కార్యాలయం కలిగి తలోడ్ మరియు పద్ర ప్రాంతాల్లో అత్యాధునిక తయారీ కేంద్రాలను నిర్వహిస్తోంది. సంవత్సరానికి 1.32 కోట్ల చదరపు మీటర్ల ఉత్పత్తి సామర్థ్యం కలిగి ఉంది. డబుల్ ఛార్జ్, గ్లేజ్డ్ విట్రిఫైడ్, పాలిష్డ్ గ్లేజ్డ్ విట్రిఫైడ్ టైల్స్, వాల్ టైల్స్ బిగ్ ఫార్మాట్ స్లాబ్ టైల్స్ తయారీలో ప్రత్యేకత కలిగిన ఈ సంస్థ, దేశవ్యాప్తంగా 2,000 కంటే ఎక్కువ డీలర్లతో విస్తృత పంపిణీ వ్యవస్థను కలిగి ఉంది.

అంతర్జాతీయంగా అమెరికా, కెనడా, ఆఫ్రికా, గల్ఫ్ దేశాలు, ఇండోనేషియా, వియత్నాం, మెక్సికో, నేపాల్ సహా 15కిపైగా దేశాలకు ఎగుమతి చేస్తోంది. ఈ కొత్త సౌర ప్రాజెక్ట్, స్థిరతపై దృష్టిసారించిన ఉత్పత్తికి గ్రీన్ ఎనర్జీ దిశగా ఎక్సారో ముందడుగు అని కంపెనీ భావిస్తోంది

exxaro TILES

## జూలై 9న జరగనున్న కార్మిక సంఘాల జాతీయ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు వామపక్ష యువజన సంఘాల సంపూర్ణ మద్దతు

**హైదరాబాద్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ,పీవైఎల్ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని జూలై 9న కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయ వ్యాప్త సార్వత్రిక సమ్మెకు వామపక్ష యువజన సంఘాలు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొనాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా రూపొందించిన సమ్మె గోడ పత్రికను ఏఐవైఎఫ్, డీవైఎఫ్ఐ,పీవైఎల్ సంఘాల రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో హిమాయత్ నగర్ లోని సత్య నారాయణ రెడ్డి భవన్ లో విడుదల చేశారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర.... డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు, కార్యదర్శి కోటా రమేష్,ఆనగంటి వెంకటేష్.. పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కెఎస్. ప్రదీప్ లు మాట్లాడుతూ బ్రిటిష్ కాలం నుండి 44 కార్మిక చట్టాలను సాధించుకోవడం జరిగిందని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఈ కార్మిక 44 చట్టాలను నాలుగు కోడ్ లుగా విభజించి కార్మిక హక్కులను కాలరాస్తున్నాయని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 9న నిర్వహించ తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు .అదే విధంగా కేంద్రంలో మూడవ సారి నరేంద్రమోదీ అధికారంలోకి వచ్చిన తరువాత కూడా దేశ యువతకు ఎటువంటి ప్రయోజనం లేదని విమర్శించారు. ప్రధానంగా ఉపాధి, ఉద్యోగ నిలయాలైన ప్రభుత్వ రంగ



సంస్థలను పూర్తిగా మూసివేసి, కార్పొరేట్ సంస్థలకు రెడ్ కార్పెట్ వేశారని ధ్వజమెత్తారు.ప్రభుత్వ రంగ పరిశ్రమల మూసివేత కారణంగా లక్షలాదిమంది ఉద్యోగులు తమ ఉపాధిని కోల్పోయారని,దీని ప్రభావం వల్ల కోట్లాదిమంది ప్రజలు ప్రత్యక్షంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. మోడీ ప్రజా ఆకాంక్షలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నారని, రానున్న రోజుల్లో దేశంలోని యువత మోడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తారని , జూలై 9న జరగనున్న సమ్మెలో రాష్ట్ర వ్యాప్తంగా యువజనులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నె ర్లకంటి శ్రీకాంత్, పీవైఎల్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. రవి కుమార్ పాల్గొన్నారు

## పెండింగ్‌లో ఉన్న 5000 వేల కోట్లస్కాలర్ షిప్స్ - ఫీజు రీయంబర్స్ మెంట్స్ విడుదల చేయాలి

■ యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ





**మేడ్చల్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** పెండింగ్ లో ఉన్న 7200 కోట్లస్కాలర్ షిప్ రియంబర్స్ మెంట్ ని విడుదల చేయాలని యుఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.ఈ సందర్భంగా యుఎస్ ఎఫ్ ఐ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు చంద్రకాంత్ జిల్లా కార్యదర్శి బ్యాగారి వెంకటేష్ మాట్లడుతూ. కుత్బుల్లాపూర్ మండలం లోని ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల ముందు నిరసన తెలియజేశారు. రాష్ట్రంలో గత 10 యేండ్ల నుండి ఫీజు రీయంబర్స్ మెంట్స్ ,స్కాలర్ షిప్స్ 7200 కోట్లు రూపాయలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని ప్రభుత్వం విడుదల చేయాలని, వాటిని విడుదల చేయకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని అన్నారు. విద్యారంగం పట్ల ప్రభుత్వం మరింత కేంద్రీకరణ పెట్టాలని అన్నారు. కార్పోరేట్,ప్రైవేటు విద్యాసంస్థలలో ఫీజులు లక్షల రూపాయల పెంచుతున్నారని వాటిని ప్రభుత్వం నియంత్రించేందుకు చట్టం చేయాలని యుఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుంది పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ మెంట్ విడుదల చేయకపోవడం వల్ల పేద బడుగు బలహీన వర్గాలకు సంబంధించిన విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారు ప్రభుత్వం వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని అన్నారు లేని పక్షంలో విద్యార్థుల అందరిని ఐక్యం చేసి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు ఖుషి,గణేష్, సాయి స్వప్న తదితరులు పాల్గొన్నారు

# ఎస్సీఎస్టీలకు అన్యాయం చేస్తే ఉపేక్షించం

■ రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల సమీక్ష
■ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య






**కంటోన్మెంట్ , నవభూమి ప్రతినిధి, జూలై 3:** ఎస్సీఎస్టీ లకు అన్యాయం చేస్తే ఉపేక్షించం ఉద్యోగ నియమాలలో, ప్రమోషన్ లలో రిజర్వేషన్ పాటించకుండా నిర్లక్ష్యం చేస్తే ఉపేక్షించబోమని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య హెచ్చరించారు. గురువారంనాడు హైదరాబాదు లోని రాష్ట్ర పంచాయతి రాజ్,కమిషనర్ రాష్ట్ర కార్యాలయం నుండి కమిషనర్ సృజన సమక్షంలో అన్ని జిల్లాలలో ని డిఆర్డిఓ,జిల్లా పరిషత్ సిఇఓ,డిఆర్డిఓలతో విడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఎస్సీ ఎస్టీ నివాస ప్రాంతాలలో కాకుండా ఇతరుల కాలనిలో నిధులను దుర్వినియోగం చెస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉమ్మడి మెదక్ జిల్లా లో పంచాయతి కార్యదర్శులకు జిల్లాల పునర్విభజన తర్వాతా నోషన్ ప్రమోషన్ లు కల్పించకపోవడంతో 55 మంది ఎస్సీ ఎస్టీ లకు అన్యాయం జరుగుతుందని వారి సమస్యను పరిష్కరించాలని కమిషనర్ ను ఆదేశించారు. ఉపాధి హామి పథకాన్ని పటిష్ఠంగా అమలు చేయాలి. జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకాన్ని పటిష్ఠంగా అమలు చెయాలని చైర్మన్ రాష్ట్ర ఉన్నతాధికారులను,జిల్లా లా డిఆర్డిఓలను అదెశించారు.ప్రతి ఎస్సీ ఎస్టీ కుటుంబాలకు వంద రోజుల పని దినాలను కల్పించాలన్నారు.వేతన ఆలస్యానికి నష్టపరిహారం చెల్లించాలని, గత మూడు నెలలుగా పెండింగ్ లో వున్న ఎపిఒ,టిఎ,ఎఫ్ ఎ ల కు జీతాలు ఇవ్వాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం అమలు పై చైర్మన్ అధికారులను ప్రశ్నించగా 83,877 వేల కుటుంబాలకు అందజేశామని ఇందులో 24,234 ఎస్సీలకు, 10,700 ఎస్టి కుటుంబాలకు పథకం వర్తింపజేసి మొదటి విడతలో అందజెశామని సమాధానం చెప్పారు.రెండవ విడత ఇవ్వడానికి వివరాలు సేకరిస్తున్నామని . సఫాయి కార్మికులకు పెండింగ్ వెతనాలను చెల్లించాలని, భీమా సౌకర్యం కల్పించాలని అదేశించారు. వర్షాకాలంలో వ్యాధుల రాకుండా పారిశుద్ధ చర్యలను చెపట్టలని చైర్మన్ అధికారులను అదేశించారు. పొతారెడ్డిపేట గ్రామంలో ప్రమాదంలో మరణించిన మహిళ కూలీలకు నష్ఠపరిహారం ఇవ్వలేదని ,వారికి పది లక్షక ఆభయ హస్తం ద్వారా ఆర్థిక సహాయం అందజేయాలని ఉన్నతాధికారులతో పాటు,సిద్దిపేట జిల్లా డిఆర్డిఓ జయదెవ్ లను ఆదేశించారు..ఇందిరమ్మ అత్మీయ పథకం పేరుతో కూలీలకు కొత్త గా జాబ్ కార్డులను జారీ చేయడం లేదని ,జాబ్ కార్డు లు జారీ చెయ్యాలని ఆదేశించారు .

# అనుమతి లేకుండా నిర్మిస్తే చర్యలే..!

**తూంకుంట మున్సిపల్ కమీషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి**







**శామీర్‌పేట, జులై 03 (నవభూమి ప్రతినిధి) :** అనుమతులు లేకుండా నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని తూంకుంట మున్సిపాలిటీ కమీషనర్ ఎం.ఎన్.ఆర్ జ్యోతి అన్నారు. బుధవారం తూంకుంట మున్సిపాలిటీ నూతన కమీషనర్ గా భాద్యతలు చేపట్టిన ఆమె గురువారం జిల్లా సమీకృత కార్యాలయం (కలెక్టరేట్)లో అదనపు కలెక్టర్ లు రాధికా గుప్తా ఐఏఎస్, విజేందర్ రెడ్డి లను మర్యాద పూర్వకంగా కలసి పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా కమీషనర్ జ్యోతి మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలో ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. అక్రమ నిర్మాణాలు, అనుమతులు లేని కట్టడాలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు.

# ప్రజా సంక్షేమానికై పనిచేస్తున్నా

**బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ : జూలై 3:(నవభూమి ప్రతినిధి)** లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, సంక్షేమ సంఘాల సభ్యులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను కలిసి పలు ఆహ్వానాలు, వినతులు అందజేయగా సానుకూలంగా స్పందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా, నియోజకవర్గ అభివృద్దే సాక్ష్యంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ పనిచేస్తున్నామన్నారు

# ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జునకు స్వాగతం పలికిన సిఎం రేవంత్,మహేశ్



**హైదరాబాద్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** హైదరాబాద్ చేరుకున్న ఏఐసిసి జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున గార్గ్‌కు స్వాగతం పలికిన సిఎం రెవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క్, తెలంగాణ పిసిసి చీఫ్ మహెశ కూర్ గౌడ్ తదితరులు

# కేంద్ర మంత్రి, ఎంపీలకు ఘన సత్కారం

■ ఎంపీ వద్దిరాజు గ్రానైట్ జ్ఞాపికల బహుకరణ

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జులై, 3:** కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, సహాయ మంత్రి సతీష్ చంద్ర దూబేలతో పాటు ఆ శాఖ పార్లమెంటరీ సలహా సంఘం సభ్యులకు ఘనమైన సత్కారం లభించింది. గురువారం రంగారెడ్డి జిల్లాలోని కన్హా శాంతివనంలో బొగ్గు, గనుల శాఖ పార్లమెంటరీ సలహా మండలి సమావేశం మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి విచ్చేసిన మంత్రులు, ఎంపీలకు సింగరేణి యాజమాన్యం ఆతిథ్యం ఇచ్చింది. తెలంగాణలో ప్రత్యేకించి హైదరాబాద్ సమీపంలో తొలిసారిగా జరుగుతున్న సమావేశం కావడంతో హాజరైన సభ్యులకు రాజ్యసభ ఎంపీ, సలహా సంఘం సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర ఆధ్వర్యంలో గ్రానైట్ జ్ఞాపికలు బహుకరించారు. తన సొంత గ్రానైట్ క్వారీ నుంచి సేకరించిన నల్లరాయి పై మంత్రులు, ఎంపీల చిత్రాలను కార్వింగ్ చేయించి, వాటిని జ్ఞాపికల రూపంలో బహుకరించారు. ఎంపీ రవిచంద్ర విదేశి పర్యటనలో ఉండటం చేత ఆతిథ్య సంస్థ సింగరేణి సంస్థ సీఎండీ ఎన్. బలరామ్ వాటిని మంత్రులు, అతిధులకు బహుకరించారు. గ్రానైట్ రాయిపై ప్రత్యేకంగా రూపొందించిన చిత్రాలను చూసి మంత్రులు, అతిథులు ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా వారు ఎంపీ రవిచంద్రకు కృతజ్ఞతలు తెలిపారు. వీటితో పాటు అతిథులకు తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని కూడా ఎంపీ రవిచంద్ర ఆధ్వర్యంలో మంత్రులు, ఎంపీలు, మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులకు అందజేశారు.



















# దుండిగల్ మున్సిపల్‌లో బీఎల్ఓలకు ఓటర్ నమోదుపై అవగాహన శిక్షణ






**కుత్బుల్లాపూర్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** దుండిగల్ మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు గండి మైసమ్మ దుందుగల్ మండల పరిధిలో పనిచేసే బిఎల్ఓ లకు ఓటర్ నమోదు కార్యక్రమం పైన అవగాహన కార్యక్రమం  ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది, ఫారం -6,ఫారం 6 ,ఫారం- 7, ఫారం 8,  లను బిఎల్ఓ యాప్ నందు ఏ విధంగా నమోదు చేయాలి వెరిఫై చేయాలి, అదేవిధంగా 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరికి ఓటు నమోదు తప్పనిసరిగా చేయాలని తెలియ చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమాలు జులై 3 నుండి జూలై 17 వరకు జరుగుతాయని కుత్బుల్లాపూర్ ఇఆర్ఓ నరసింహులు తెలిపారు, ఈ కార్యక్రమంలో ఏఇఆర్ఓ గండి మైసమ్మ తాసిల్దార్ సయ్యద్ అబ్దుల్ మతిన్ గారు, దుండిగల్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర నాయక్ కొంపల్లి కమిషనర్ కృష్ణారెడ్డి  ఎలక్షన్ ట్రైనర్ మల్లికార్జున్‌లు పాల్గొన్నారు

# ఐకమత్యంతో రాజీవ్ గృహకల్ప అభివృద్ధికి నూతన కార్యవర్గ సభ్యులు పనిచేయాలి

## బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్- జూలై 3:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే  నివాస కార్యాలయం వద్ద బాచుపల్లి 2 బి.హెచ్.కే - 7వ బ్లాక్ నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే అభినందించారు. అనంతరం వారు మాట్లాడుతూ. రాజీవ్ గృహకల్ప లోని లబ్ధిదారుల సమస్యలు, బాగోగులను తెలుసుకుంటూ ఐకమత్యంతో రాజీవ్ గృహకల్పను అభివృద్ధి చేసుకునే విధంగా నూతన కార్యవర్గ సభ్యులు కృషి చేయాలన్నారు. రాజీవ్ గృహకల్పలో సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గ సభ్యులకు నా మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షులు దుర్గాప్రసాద్, ముఖ్య సలహాదారులు మద్దెల సత్యనారాయణ, సలహాదారులు భాస్కరాచారి, ప్రధాన కార్యదర్శి సత్యవతి, కోశాధికారి మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత, సంయుక్త కార్యదర్శి రామారావు, ఉపాధ్యక్షులు సజ్జు, కార్యనిర్వా కార్యదర్శి సైదులు పాల్గొన్నారు

# సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన క్యూర్‌ఫుడ్స్ ఇండియా లిమిటెడ్

**హైదరాబాద్ 03, జూలై (నవభూమి):** ఇంటర్నెట్ ఆధారిత మల్టీ-బ్రాండ్ ఫుడ్ సేవల కంపెనీ క్యూర్‌ఫుడ్స్ ఇండియా లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్‌కి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను (డీఆర్‌హెచ్‌పీ) సమర్పించింది. 2025 మార్చి 31 నాటికి గణాంకాల ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో ఆదాయంపరంగా రెండో అతి పెద్ద డిజిటల్ ఫస్ట్ ఫుడ్ సేవల సంస్థగా క్యూర్‌ఫుడ్స్ నిల్చింది.

పబ్లిక్ ఆఫర్ కింద కంపెనీ రూ. 800 కోట్ల వరకు విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, 4,85,37,599 వరకు ఈక్విటీ షేర్లను సెల్లింగ్ షేర్‌హోల్డర్లు, ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనున్నారు. ఒక్కో షేరు ముఖ విలువ రూ.1గా ఉంటుంది. ఐపీవో ద్వారా సమీకరించిన నిధుల్లో రూ. 152.54 కోట్ల మొత్తాన్ని కార్యకలాపాల విస్తరణ, పరికరాల కొనుగోలుకు సంస్థ వినియోగించుకోనుంది. ఇందులో రూ. 126.32 కోట్ల మొత్తాన్ని కొత్త క్రిస్పీ క్రీమ్, క్లౌడ్ కిచెన్లు, రెస్టారెంట్లు, కియోస్క్‌లు, సెంట్రల కిచెన్‌లు మొదలైన వాటి ఏర్పాటుకు, అలాగే రూ. 19.91 కోట్ల మొత్తాన్ని ప్రస్తుత క్లౌడ్ కిచెన్లకు కొత్త బ్రాండ్లను జోడించి విస్తరించేందుకు, మరియు రూ. 6.31 కోట్లను యంత్ర పరికరాల కొనుగోలు, వ్యూహాత్మక కార్యక్రమాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది.  సెల్లింగ్ షేర్‌హోల్డర్లయిన ఐరన్ పిల్లర్ పీసీసీ 1,90,88,670 వరకు షేర్లను, క్రిమ్సన్ వింటర్ లిమిటెడ్ 97,59,660 వరకు, యాక్సెల్ ఇండియా -5 (మారిషస్) 45,75,330 వరకు, చిరాటే వెంచర్స్ ఇండియా ఫండ్ -4 36,66,020 వరకు, గ్లోబల్ ఈకామర్స్ కన్సాలిడేషన్ ఫండ్ 35,24,213 వరకు, చిరాటే వెంచర్స్ మాస్టర్ ఫండ్ %×ఎ% 27,90,619 వరకు, ఆల్టీరియా క్యాపిటల్ ఫండ్ %×× -% స్కీమ్ 1 సంస్థ 14,31,150 వరకు, క్యూర్‌ఫిట్ హెల్త్‌కేర్ ప్రైవేట్ లిమిటెడ్ 12,81,510 వరకు, శ్రీపాద్ శ్రీకృష్ణ నాదకర్ణి 11,54,490 వరకు హెరైజన్ టెక్నో 9,30,900 వరకు, జెఫిర్ పీకాక్ ఇండియా గ్రోత్ ఫండ్ 3,35,037 వరకు షేర్లను విక్రయించనున్నాయి. రెడ్‌సీర్ నివేదిక ప్రకారం 2025 మార్చి 31 నాటికి సర్వీస్ లొకేషన్లపరంగా భారత్‌లో టాప్ రెండు క్లౌడ్ కిచెన్ కంపెనీల్లో క్యూర్‌ఫుడ్స్ కూడా ఒకటి. 2025 ఆర్థిక సంవత్సరంలో దేశీయంగా ఆదాయాలపరంగా అత్యంత వేగవంతంగా వృద్ధి చెందుతున్న ఫుడ్ సేవల కంపెనీగా కంపెనీ నిల్చింది. అలాగే కార్యకలాపాలు ప్రారంభించిన తొలి అయిదేళ్లలో రూ. 750 కోట్ల వార్షికాదాయాలను ఆర్జించిన తొలి ఫుడ్ సేవల సంస్థగా నిల్చింది. ఈట్‌ఫిట్, కేక్‌జోన్, ఒలియో పిజ్జా, ఫ్రోజెన్ బాటిల్, మిల్లెట్ ఎక్స్‌ప్రెస్, క్రిస్పీ క్రీమ్, షరీఫ్ భాయ్ బిర్యానీ, నోమ్యాడ్ పిజ్జా వంటి బ్రాండ్ల పోర్ట్‌ఫోలియో ఉంది. 2025 మార్చి 31 నాటకి క్యూర్‌ఫుడ్స్‌కి భారత్‌లో 70 నగరాలు, పట్టణాల్లో 502 సర్వీస్ లొకేషన్లవ్యాప్తంగా కార్యకలాపాలు ఉన్నాయి. ఆఫ్‌లైన్ నెట్‌వర్క్‌లో అయిదు సెంట్రల్ కిచెన్‌లు, 281 క్లౌడ్ కిచెన్లు, 99 కియోస్క్‌లు 122 రెస్టారెంట్లు, 13 వేర్‌హౌస్‌లు ఉన్నాయి. షరీఫ్ భాయ్ పేరిట యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌లోకి కంపెనీ విస్తరించింది.

# ఐపీవో ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను సెబీకి సమర్పించిన అమీర్ చంద్ జగదీష్ కుమార్ (ఎక్స్‌పోర్ట్స్) లిమిటెడ్

**హైదరాబాద్ 03, జూలై (నవభూమి):** భారత్‌లోను, అంతర్జాతీయంగాను బాస్మతి బియ్యం మరియు ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల ప్రాసెసింగ్, ఎగుమతి కార్యకలాపాలు నిర్వహిస్తున్న అమీర్‌చంద్ జగదీష్ కుమార్ (ఎక్స్‌పోర్ట్స్) లిమిటెడ్ ("ఏరోప్లేన్" బ్రాండు) సంస్థ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్‌ను సమర్పించింది. ఈ ఐపీవో కింద రూ. 10 ముఖ విలువ చేసే ఈక్విటీ షేర్ల విక్రయం ద్వారా కంపెనీ రూ. 550 కోట్లు సమీకరించే యోచనలో ఉంది. ఈ ఇష్యూ పూర్తిగా తాజా షేర్ల జారీ రూపంలోనే ఉండనుంది. ఇష్యూ ద్వారా సమీకరించే నిధుల్లో రూ. 500 కోట్ల మొత్తాన్ని నిర్వహణ మూలధన అవసరాలు, మిగతా నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. దేశీయంగా బాస్మతి బియ్యం పరిశ్రమలో కంపెనీకి నాలుగు దశాబ్దాల పైగా అనుభవం ఉంది.

కేర్ (సీఏఆర్ఈ) నివేదిక ప్రకారం ఆదాయంపరంగా పోటీ సంస్థలతో పోలిస్తే 3వ స్థానంలో కంపెనీ ఉంది. బాస్మతి బియ్యం కొనుగోలు, నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్, విక్రయాలు మొదలైన కార్యకలాపాలను నిర్వహిస్తున్న అతి కొద్ది సంస్థల్లో అమీర్‌చంద్ జగదీష్ కుమార్ (ఎక్స్‌పోర్ట్స్) కూడా ఒకటి. అలాగే, ఎఫ్ఎంసీజీ ఉత్పత్తుల విభాగంలోకి కూడా కార్యకలాపాలు విస్తరించింది. "ఏరోప్లేన్" అనే ఫ్లాగ్‌షిప్ బ్రాండ్ కింద 40పైగా సబ్-బ్రాండ్ల పేరిట ఆటా, మైదా, సూజీ, ఉప్పు మొదలైన వివిధ ఉత్పత్తులను విక్రయిస్తోంది. ఏరోప్లేన్ లా-టేస్ట్, ఏరోప్లేన్ క్లాసిక్, ఆలీ బాబా, వరల్డ్ కప్, జెట్ మొదలైనవి వీటిలో ఉన్నాయి. డీఆర్‌హెచ్‌పీ దాఖలు చేసే నాటికి కంపెనీకి మొత్తం 100 ట్రేడ్‌మార్క్‌లు ఉన్నాయి. వీటిలో భారత్‌లో 70, మరియు యూరప్, ఆసియా, ఆఫ్రికావ్యాప్తంగా 26 దేశాల్లో 30 ట్రేడ్‌మార్క్‌లు ఉన్నాయి. భారత్‌లో 22 కాపీరైట్లు ఉన్నాయి.

ఎమ్‌కే గ్లోబల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, కేఫిన్ టెక్నాలజీస్ సంస్థలు ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా వ్యవహరిస్తున్నాయి.

# బీజేపీ కొత్త రాష్ట్ర అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన కుమార్ యాదవ్

- రామ్ చందర్ రావు నాయకత్వం యువతకు మార్గదర్శకమని ప్రశంస
- బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని చేపట్టడం తెలంగాణ బీజేపీకి గర్వకారణం
- యూనివర్సిటీలో విద్యా రంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించారు



**కూకట్‌పల్లి, జూలై 3, (నవభూమి ప్రతినిధి):** భారతీయ జనతా పార్టీ (బీజేపీ) తెలంగాణ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా ఎం. రామ్ చందర్ రావు ఎంపికైన సందర్భంగా, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ గురువారం ఆయనను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ...రామ్ చందర్ రావు విద్యార్థి నాయకుడిగా ఉస్మానియా యూనివర్సిటీలో విద్యా రంగ సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. విప్లవ విద్యార్థి సంఘాలు, నక్సలైట్ బెదిరింపులను ధైర్యంగా ఎదుర్కొని తన ఉద్యమ ప్రస్థానాన్ని కొనసాగించారని తెలిపారు. దేశానికి తన జీవితాన్ని అంకితం చేసిన నిస్వార్థ రాజకీయ నాయకుడని ప్రశంసించారు. అతను ఎమ్మెల్సీగా పనిచేసిన కాలంలో యువత సమస్యలపై ప్రాధాన్యతతో పోరాడిన విధానాన్ని, న్యాయవాదిగా పార్టీ కార్యకర్తలకు అండగా నిలిచిన తీరును గుర్తు చేశారు. అలాంటి నాయకుడు బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని చేపట్టడం తెలంగాణ బీజేపీకి గర్వకారణం అని కుమార్ యాదవ్ పేర్కొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య జయంతి ఘనంగా జరుపుకోవాలి

**ఇల్లెందు జులై 3 నవభూమి ప్రతినిధి:** ఆర్యవైశ్యుల ఆణిముత్యం, ఆర్యవైశ్య మహాసభ మార్గదర్శకుడు, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కొణిజేటి రోశయ్య 92వ జయంతి నేడు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించుకోవాలని మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ, మండల మహాసభ, యువజన సంఘం, మహిళా విభాగం అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు, మహాసభ రాష్ట్ర, జిల్లా జిల్లాలలో ఇల్లందు ప్రాంతం నుంచి ప్రాతినిధ్య వహిస్తున్న ప్రముఖ సీనియర్లు పాల్గొనాలని కోరారు.. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ఆర్యవైశ్యుల ఆణిముత్యం, మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య 92వ జయంతిని ప్రభుత్వపరంగా ప్రతి ఏడాది నిర్వహించేందుకు చర్య చేపట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు

## వారాహి అమ్మవారి కృపా కటాక్షాలు భక్తుల అందరిపై ఉండాలి

### బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్





**కుత్బుల్లాపూర్ - జూలై 2:(నవభూమి ప్రతినిధి)** గాజుల రామారం డివిజన్ షిరిడి హిల్స్ లో వారాహి అనుగ్రహ పీఠం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ హర్షిత్ మహారాజ్ గురూజీ పర్యవేక్షణలో నిర్వహించిన శ్రీ వారాహి అమ్మవారి ఆషాడ గుప్త నవరాత్రుల వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ.... మహిమాన్విత అమ్మవారైన వారాహి అమ్మవారి కృపా కటాక్షలతో ప్రజలంతా సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో జీవించాలన్నారు.ఈ కార్యక్రమంలో షిర్డీ హిల్స్ కాలనీ ప్రెసిడెంట్ రమేష్, ప్రధాన కార్యదర్శి సత్య, కోశాధికారి బాల కిషన్, కాలనీ వాసులు ప్రభాకర్ రావు, యశస్వి, శ్రీనివాస్ రెడ్డి, నాయకులు పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దూదిమెట్ల సోమేష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, ఇబ్రహీం ఖాన్, మూసా ఖాన్, తెలంగాణ సాయి, సుంకరి చందు, చిన్నా చౌదరి, కరుణాకర్ రాజు, ప్రసాద్, మహేష్, శివా నాయక్, జునైద్, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి బిజినెస్ గ్రూప్ ఆర్‌జిబి వారి సేవలు అభినందనీయం




**హైదరాబాద్, జూలై 3 (నవభూమి ప్రతినిధి):** మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజీ డెహ్రాడూన్ లో జరిగిన ఐస్కేటింగ్ 20వ జాతీయ ఛాంపియన్షిప్లో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న మహన్యా రెడ్డి అండర్ 14 లో జాతీయస్థాయిలో కాశ్యపాతాకాన్ని సాధించడం జరిగింది. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ శ్రీ కడారి చంద్రశేఖర్ రెడ్డి ప్రోత్సాహంతో నిరుపేద కుటుంబంలో జన్మించిన చిన్నారి శ్రీ మహన్యా రెడ్డి కృషిని గుర్తించి. రెడ్డి బిజినెస్ గ్రూప్ వ్యవస్థాపకులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి గారిని కలిసి చిన్నారి సాధించిన విజయాలు తెలియజేయడంతో ఆమెలోని క్రీడా స్ఫూర్తిని గమనించినటువంటి వ్యవస్థాపకులు ఏనుగు శ్రీనివాస్ రెడ్డి చిన్నారి దేశ దేశాల్లో ముందుకు వెళ్లడానికి కావలసిన విధంగా ఆర్థిక సహాయాన్ని రెడ్డి బిజినెస్ గ్రూప్ తరఫునుంచి అందజేస్తామని మాట ఇచ్చి ఆర్థికంగా సహాయం చేయడం జరిగింది. పాప క్రీడా స్ఫూర్తిని గమనించి చిన్నారిని ముందుకు నడిపిస్తున్నందుకు రెడ్డి బిజినెస్ గ్రూప్ ఏనుగు శ్రీనివాస్ రెడ్డికి తల్లిదండ్రులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఉన్నత ఆశయంతో ముందు సాగుతున్నటువంటి మహన్యా రెడ్డికి ఆర్ జి బి చేస్తున్నటువంటి సేవలు చాలా విశిష్టమైనవని డాక్టర్ కడారి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు.

## చెరువు కబ్జా చేసిన
# సూర్య గ్లోబల్ స్కూల్‌పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి

### ■ ఆకుల సతీష్ టీమ్ డిమాండ్







**కుత్బుల్లాపూర్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ కార్పొరేషన్ పరిధిలో బాచుపల్లి గ్రామంలో కర్ణాలకుంట నందు చెరువు ఎఫ్ టి ఎల్/బఫర్ జోన్ నందు కొందరు నేతలు సాకారంతో ఆక్రమించుకొని కాంపౌండ్ వాల్ నిర్మించుకోవడం కాకుండా చెర స్థలంలో మట్టి చదును చేసి క్రీడా ప్రాంగణంగా వాడకంపై ఏప్రిల్ 23 బాచుపల్లి ఎమ్మార్వో కి ప్రజావాణిలో 26 మే నెలలో కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు మేరకు ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సూర్య గ్లోబల్ స్కూల్ ఆక్రమించుకొని అక్రమ నిర్మాణం ప్లే గ్రౌండ్ గా వాడకంపై చర్యలు తీసుకోవాలని జూన్ 6 బాచుపల్లి ఎమ్మార్వోకి మరియు నిజాంపేట కమిషనర్ కి ఉత్తరం రాసిన ఇప్పటివరకు సూర్య గ్లోబల్ స్కూల్ పై చర్యలు తీసుకోకపోవడం పై తక్షణమే కఠిన చర్యలు తీసుకోవాలని చెరువు బఫర్ జోన్ కాపాడాలని మున్సిపల్ రెవెన్యూ సెక్షన్ ఆఫీసర్ కి ఫిర్యాదు చేయడమైనది.

ఈ సందర్భంగా ఆకుల సతీష్ మాట్లాడుతూ బాచుపల్లి నందు కర్నాల్ కుంట నందు అధికార పార్టీ నేతల సహకారంతో ఎఫ్.టి.ఎల్ మరియు బఫర్ జోన్ గత ఆరు నెలల కింద ఆక్రమించుకొని కాంపౌండ్ వాల్ నిర్మించడమే కాకుండా మట్టితో చదవడం చేసి సూర్య గ్లోబల్ స్కూల్ బ్యాగ్రౌండ్ గా వాడకంపై చర్యలు తీసుకోవాలని అధికారులకు ఫిర్యాదు చేసిన చర్యలు తీసుకోకుండా నామమాత్రపు రిపోర్టుతో ఇరిగేషన్ అధికారులు కాలం గడుపుతున్నారని ఇరిగేషన్ డిఇ ఉదయ భాస్కర్ మార్చి 6, 2025 బాచుపల్లి తాసిల్దార్ నిజాంపేట కమిషనర్ కి కర్నూలు కుంట నందు ఎఫ్.టి.ఎల్ బఫర్ జోన్ఆక్రమించుకొని క్రీడా మైదానంగా వాడుకుంటున్న సూర్య గ్లోబల్ స్కూల్ పై చర్యలు తీసుకోవాలని ఉత్తరం రాసి (Lr.no:DEE/Irr/sub Division no3 medchal/bachupally%/333)చేతులు దులుపుకోవడం చూస్తానే ఇరిగేషన్ అధికారులకి చెరువులను కాపాడాలని చిత్తశుద్ధి లేదు అని అర్థమవుతుందని మరియు రెవెన్యూ మరియు మున్సిపల్ అధికారులకు ఇరిగేషన్ అధికారులు లెటర్ రాసి నెల రోజులు గడుస్తున్న చర్యలు తీసుకోవడం లేదని, తక్షణమే చెరువునాక్రమించుకున్న సూర్య గ్లోబల్ స్కూల్ పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని చెరువు ఆక్రమించుకొని కాంపౌండ్ వాల్ మరియు మట్టితో పూర్చున్న దాన్ని తొలగించిచెరువుగాపునర్నిర్మించాలని చర్యలు తీసుకోకుండా సూర్య గ్లోబల్ స్కూల్కిఅనుకూలంగా వ్యవహరిస్తున్న ఇరిగేషన్ రెవెన్యూ మున్సిపల్ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రసాద్, ఈశ్వర్ రెడ్డి, చందు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి మండలం ప్రింట్ మీడియా
# ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు

### ■ సంయుక్త కార్యదర్శిగా నీరుడు అంజన్ కుమార్ నియామకం






**మేడిపల్లి, నవభూమి, జూలై 3-** మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ముఖ్య సలహాదారులుగా ఎస్. సూర్య నారాయణ రెడ్డి, అధ్యక్షులుగా చిర్ర శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వడ్డెమాను సుందర్, ఉపాధ్యక్షులుగా సైరెడ్డి సాగర్ రెడ్డి, చింత రమేష్, కోశాధికారిగా మరాటి మల్లేష్, సంయుక్త కార్యదర్శులుగా నీరుడు.అంజన్ కుమార్, డి.దయాకర్ రెడ్డి, చిన్నం మధు, కో ఆర్డినేటర్ గా ఆర్ నాగిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా చిన్నం గణేష్, భూష గణేష్, బీతోజు.బాస్కరా చారి, ఎస్.కరుణాకర్ రెడ్డి, మరాటి మత్స్యగిరి, జె.భగీరద్ రెడ్డి, ఆర్.తిరుపతి రెడ్డి, జె.నరేందర్ యాదవ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీకి రెండు సంవత్సరాల కాలపరిమితి ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ అధ్యక్షుడు కల్యూరి ఎల్లయ్య, సీనియర్ జర్నలిస్టు వీఎస్ఎన్ రెడ్డి మాట్లాడుతూ స్థానిక జర్నలిస్టుల సంక్షేమం కోసం క్లబ్ పనిచేయాలని సూచించారు.

## మలబార్ జెమ్స్ అండ్ జ్యువెలరీ తయారీ
# యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమం

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 3:** తెలంగాణలో హైదరాబాద్ ను ప్రపంచ పెట్టుబడుల కేంద్రంగా తీర్చిదిద్దేందుకు మా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది మలబార్ తయారీ యూనిట్ ను మహేశ్వరంలో ఏర్పాటు చేయడం సంతోషం తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను డిసెంబర్ 9న ఆవిష్కరించబోతున్నాం రాబోయే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని విజన్ డాక్యుమెంట్ ను రూపొందిస్తున్నాం మహేశ్వరంలో ఫోర్త్ సిటీ భారత్ ఫ్యూచర్ సిటీని నిర్మించబోతున్నాం ప్రభుత్వాలు మారినా మన పారిశ్రామిక పాలసీలను మార్చుకోలేదు%ా% పెట్టుబడులకు మెరుగైన అవకాశాలు కల్పిస్తూ ముందుకు వెళుతున్నాం పెట్టుబడులను ఆకర్షించడమే కాదు.. వారికి లాభాలు చేకూరేలా రాష్ట్ర ప్రభుత్వం సహకరిస్తుంది తెలంగాణపై నమ్మకం ఉంచిన మలబార్ గ్రూప్ కు అభినందనలు..

# సురారం అంబేద్కర్ భవన్‌లో దరువు అంజన్నను ఘనంగా సన్మానించిన దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ





**కుత్బుల్లాపూర్ జూలై 3:(నవభూమి ప్రతినిధి)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారుడు, ప్రజా సేవకుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు దరువు అంజన్న ను సాంస్కృతిక శాఖ సలహాదారునిగా నియమించడం పట్లపలు ప్రజాసంఘాలు హర్షం వ్యక్తం చేశాయి, ఈ సందర్భంగా దరువు అంజన్నను శాలువాతో సత్కరించి ఆయన చేసిన సేవలను మునుముందు చేయబోయే సేవలను గుర్తు చేశారు, గత ప్రభుత్వం ఉద్యమకారులను పట్టించుకోకపోయినా కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఉద్యమకారులను ప్రజా కళాకారులను గుర్తించడం హర్షించదగ్గ విషయమని అన్నారు, సురారం అంబేద్కర్ భవన్ లో డా”బీఆర్ అంబేద్కర్, బాబు జగ్జివన్ రావు విగ్రహ ప్రాంగణంలో దళిత సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల ఐక్య వేదిక కమిటీ చైర్మన్ డా”అవిజే జేమ్స్, డా” బుధాల అమర్ బాబు, కార్యదర్శి అనుమకొండ ప్రేమ్ కుమార్, మరియు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బూరు రవి, కోశాధికారి మట్ట నర్సింహులు, భవన పరి రక్షణ కమిటీ చైర్మన్ కాటం దేవయ్య,ఆర్పీఐ ఇంచార్జ్ బాన్సువాడ సాంబ,కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

# వారాహి అమ్మవారి నుంచి దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించిన, బిజెపి నాయకులు, కార్పొరేటర్ రావుల శేషగిరి

**కుత్బుల్లాపూర్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** నియోజక వర్గం పరిధిలో గాజులరామారం డివిజన్ షిరిడి హిల్స్ లో శ్రీ శ్రీ హర్షిత్ మహారాజ్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ వారాహి అమ్మవారి ఆషాడ గుప్త నవరాత్రుల సందర్భంగా ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గడ్డమీద భరత్ కుమార్ పాలవలస రవి కుమార్ మురళీకృష్ణ సాయి రెడ్డి మధు శ్రీకాంత్ అనిల్ మంజునాథ్ షిరిడి హిల్స్ కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ రమేష్ జనరల్ సెక్రెటరీ సత్య ప్రభాకర్ రావు ట్రెజరర్ బాలకిషన్ శ్రీనివాస్ రెడ్డి ఎస్. ఎస్.వి తదితర నాయకులు పాల్గొన్నారు





# ఐ స్కేటింగ్‌లో లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ విద్యార్థినికి జాతీయ ఛాంపియన్షిప్ మూడో స్థానంలో గెలుపు








**హైదరాబాద్, జూలై 3 (నవభూమి ప్రతినిధి):** డెహ్రాడూన్ మహారాణా ప్రతాప్ స్పోర్ట్స్ కాలేజ్ ఐస్కేటింగ్ 20వ జాతీయ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహించడం జరిగింది. వివిధ రాష్ట్రాలలోని ఐస్కేటింగ్ విద్యార్థులు పాల్గొనగా లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ సరూర్ నగర్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని మహన్యా రెడ్డి అండర్ 14 లో మూడో స్థానం గెలుచుకొని కాశ్యపతకాన్ని పొందడం జరిగింది. పాఠశాల స్థాయి నుంచి ఇక్కడ క్రీడారంగంలో ఆసక్తి ఉన్న మహాన్యా రెడ్డికి తల్లిదండ్రుల ప్రోత్సాహంతో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కడారి చంద్రశేఖర్ రెడ్డి ప్రోత్బలంతో ముందుకు సాగుతున్న చిన్నారి జాతీయ అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనడం జరుగుతున్నది. వివిధ దేశాలలో అంతర్జాతీయ జరిగే పోటీలలో పాల్గొని ఎన్నో విజయాలు సాధిస్తూ ముందుకు సాగుతున్నారు చిన్నారి.

# ఆడబిడ్డను అక్కున చేర్చుకుని అభయాస్తం అందించిన కృష్ణా, అర్జునులు

## ఎమ్ పీ. రఘురాం రెడ్డి

## మంత్రి. పొంగులేటి. శ్రీనివాసరెడ్డి

**తిరుమలాయపాలెం నవభూమి జూలై 03-** కూసుమంచి మండలంలోని ధర్మాతండాలో మంచం మీద అచేతన స్థితిలో ఉన్న పరశురాం కూతురు సింధు ఆరోగ్య పరిస్థితి గురించి సింధు తల్లి లలితను అడిగి తెలుసుకున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి. కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాలో ఇటీవల మృతి చెందిన పరుశరామ్ కుటుంబాన్ని పరామర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న పరశురాం కుమార్తె ఆరోగ్య పరిస్థితిని అతని భార్య లలితను అడిగి తెలుసుకున్నారు. మంత్రి ముందు లలిత కన్నీటి పర్యంతమై తన బాధను చెప్పుకున్నది. వెంటనే మంత్రి పొంగులేటి స్పందించి ఎంపీ రఘురాం రెడ్డి, తాను కలిసి స్వయంగా హైదరాబాద్ హాస్పిటల్ కి వచ్చి డాక్టర్ల తో మాట్లాడి మీ కూతురుకి వైద్యం చేపిస్తామని హామీ ఇచ్చారు. అంతేగాక ఇప్పటి వరకు పెండింగ్‌లో ఉన్న సీఎం రిలీఫ్ ఫండ్ బిల్లులన్ని మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు.

# ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా వాసులకు అండగా ఉంటాం: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - జూలై 3:(నవభూమి ప్రతినిధి)** ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద బాచుపల్లి ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా వాసులు బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ని కలిసి గత నెల 24వ తేదీన ఉదయం హైడ్రా అధికారులు ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా ప్రహరీ గోడను కూల్చివేసిన తీరును ఎమ్మెల్యే కి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.12 ఏళ్ల క్రితం హెచ్ఎండీఏ అనుమతులతో నిర్మించిన ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా విల్లాలో 650 కుటుంబాలు నివసిస్తున్నాయని, ఎటువంటి ముందస్తు నోటీసులు లేకుండా ప్రహరీ గోడను కూల్చివేయడం దారుణమని, త్వరలోనే ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా సమస్యపై అధికారులతో చర్చిస్తామని, ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా వాసులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఆర్ ప్రణవ్ యాంటిల్లా అధ్యక్షులు మహేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి డి.నాగేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు వి.నాగేశ్వర్ రావు, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు సునీల్ రెడ్డి, కాలనీ వాసులు ఎం.వంశీ, నాయకులు రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం

## ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డ్ గ్రహీత కృష్ణయ్య ఉద్యోగ విరమణ





**మేడిపల్లి, నవభూమి, జూలై 3 -** మేడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జీవశాస్త్రం ఉపాధ్యాయులుగా సేవలందించిన, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత మారోజు కృష్ణయ్య ఉద్యోగ విరమణ చేశారు. ఈ సందర్భంగా ఘనంగా అభినందన సభ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పింగళి శ్రీపాల్ రెడ్డి, పిఎంసి మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి పాల్గొని కృష్ణయ్యను శాలువాతో సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కార్యక్రమాన్ని పురస్కరించుకుని అతిథులు మాట్లాడుతూ మారోజు కృష్ణయ్య నిరంతర సేవలు, విద్యార్థుల ప్రగతికి అయన చేసిన కృషి అందరి ప్రశంసలను పొందింది. విద్యా రంగంలో ఆయన చేసిన సేవలు మరింత మంది ఉపాధ్యాయులకు స్ఫూర్తిగా నిలవాలని పలువురు అభిప్రాయపడ్డారు. విద్యార్థులు స్వయంగా సాంస్కృతిక కార్యక్రమాలు, ఆలోచనాత్మక సంభాషణలు, కృతజ్ఞత గీతాలు సమర్పిస్తూ తమ అనుబంధాన్ని ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యప్రసాద్‌బీఆర్ఎస్ నాయకులు ఏడవల్లి రఘువర్ధన్ రెడ్డి, నాయకులు జావీద్ ఖాన్, రాష్ట్ర నాయకులు, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొని కృష్ణయ్యకు గౌరవ మర్యాదలతో ఘనంగా వీడ్కోలు పలికారు.

# 9న నిర్వహించే సమ్మేళనాలు విజయవంతం చేయాలి



**కుత్బుల్లాపూర్ – జూలై 3:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఈ నేల9 సమ్మె పోస్టర్ విడుదల చేస్తున్న సిఐటియు నాయకులు.మోడీ ప్రజా , కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఈ నెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో పాల్గొనండి. సిఐటియు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ మాట్లాడుతూ పెట్టుబడిదారుల ప్రయోజనాల కోసం కార్మిక వర్గాన్ని బలి చేసేందుకు బిజెపి ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఈనెల 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో జీడిమెట్ల ప్రాంతంలో ఉన్న కార్మికులు, ఉద్యోగులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం. లేబర్ కోడ్ల అమల్లోకి రాకముందే జీడిమెట్ల పారిశ్రామిక ప్రాంతంలో ఉన్న యజమానులు వలస కార్మికులతో అధికారికంగానే 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తున్నారు. అంతేకాదు %ఎఅతీఎష్ట్రశీష% విర్కో లేబరేటరీస్, నకోడ కెమికల్స్, వసంత టూల్స్, మెట్రో కేమ్ లాంటి చాలా పరిశ్రమల్లో కాంట్రాక్ట్ పేరుతో కార్మికుల శ్రమ దోచుకుంటున్నారు. కనీస వేతనాలు కూడా అమలు చేయడం లేదు. చట్టం ప్రకారం రావలసిన %జుూ×% ఇఎస్ఐ పిఎఫ్ కూడా అమలు చేయడం లేదు. ఫార్మా అండ్ కెమికల్ ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికులకు కనీస భద్రత సౌకర్యాలు యాజమాన్యాలు కల్పించడం లేదు దీనివలన ఎంతోమంది కార్మికుల ప్రాణాలు ప్రమాదాలు జరిగినప్పుడు గాలిలో కలిసిపోతున్నాయి.పట్టించుకోవలసిన లేబర్ అధికారులు లంచాలకు అలవాటై కార్మికుల వైపు కన్నెత్తి కూడా చూసే పరిస్థితులలో లేరు. ఇకనైనా ప్రభుత్వం స్పందించాలని కోరుతూ, గతంలోకార్మిక వర్గం సమరశీల పోరాటాల ద్వారా పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొచ్చాడు.ఇవి అమలు జరిగితే 300 మంది లోపు కార్మికులు ఉంటే ఆ సంస్థను యాజమాన్యాలు ప్రభుత్వం అనుమతి లేకుండానే ఎప్పుడైనా మూసేయొచ్చు. కార్మికులకు గతంలో ఉన్న సమ్మెహక్కును ఇప్పుడు బిజెపి ప్రభుత్వం కాలరాస్తుంది. డిమాండ్స్. నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలి. కనీస వేతనం 26 వేల రూపాయలు నిర్ణయించాలి. సమన పనికి సమాన వేతనం అమలు చేయాలి. నెలకు కనీస పెన్షన్ 9000 రూపాయలు ఇవ్వాలి. దరఖాస్తు పెట్టిన 45 రోజులలో యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలి.

పెంచిన నిత్యవసర వస్తువుల ధరలను తగ్గించాలి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు వ్యక్తులకు అమ్మకూడదు. రైతాంగానికి కనీస మద్దతు ధర అమలు చేయాలి.పేద ప్రజలందరికీ ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వమే అందించాలి.

ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య, దేవదానం, శ్రీనివాస్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు

# విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్యం అందించాలి

**సత్తుపల్లి, నవభూమి, జులై 3 :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విశ్రాంత ఉద్యోగులకు నగదు రహిత వైద్యాన్ని తక్షణమే అందించే విధంగా చర్యలు తీసుకోవాలని టి ఎస్ జి ఆర్ ఈ ఏ (తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం) సత్తుపల్లి యూనిట్ విజ్ఞప్తి చేసింది. బుధవారం హైదరాబాదులో జరిగిన రాష్ట్ర కార్యవర్గ తీర్మాన వివరాలను సంఘం జిల్లా అసోసియేట్ అధ్యక్షులు వి చెంచిరెడ్డి, సత్తుపల్లి యూనిట్ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు కేశవరెడ్డి, బద్రుద్దీన్ గురువారం సత్తుపల్లిలో జరిగి సమావేశంలో తెలియచేసారు. దశాబ్ద కాలంగా విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. గత ప్రభుత్వం, నేటి ప్రభుత్వం సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా ఉన్నాయన్నారు. ఈ ధోరణి సరికాదన్నారు. అందరికీ ఆమోదయోగ్యమైన నగదు రహిత వైద్య చికిత్సా విధానాన్ని అమలు చేస్తూ పెండింగ్‌లో ఉన్న రిటైర్మెంట్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ కార్యవర్గ సమావేశంలో తీర్మానించినట్లు వారు వివరించారు.



# లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ దిల్‌సుఖ్‌నగర్‌లో ఎన్ఇపి2020 ఇంటర్న్‌షిప్ ఇంటరాక్షన్

## ■ విద్యా విధానం, ఆచరణ, నూతన ఆవిష్కరణలపై లోతైన చర్చ

**హైదరాబాద్, జూలై 3 (నవభూమి ప్రతినిధి):** తెలంగాణ ప్రభుత్వంతో గుర్తింపు పొందిన O.Y.S.T.E.R. (Organization by Youth for Social Transformation and Environmental Recoup) సంస్థ నిర్వహించిన "%Curriculum Under the Lens: A Critical Exploration of Telangana%µ%s Government Schooling ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం??భాగంగా 15 మంది పీజీ విద్యార్థులు (డొంతు శివ, ఆకేష్, శివ, శ్రావణి తదితరులు) లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్, దిల్‌సుఖ్‌నగర్ బ్రాంచ్‌ను సందర్శించి, విద్యా విధానాలపై గంభీరమైన చర్చను జరిపారు.

ఈ కార్యక్రమం లోటస్ హాల్లో అత్యాధునిక వేదికపై నిర్వహించబడింది.

ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన వారు డా. లయన్ కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి ప్రముఖ విద్యావేత్త, పర్యావరణవేత్త, TRSMA జాతీయ సలహాదారు, లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ ఓక్‌వుడ్ ఇంటర్నేషనల్ స్కూల్స్ (CBSE బ్రాంచ్) చైర్మన్, అలాగే లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ 320%జు% డిస్ట్రిక్ట్‌లో యువ వికాస్ ఛైర్‌పర్సన్.

**NEP 2020పై లోతైన విశ్లేషణ:**

NEP 2020ను పాఠశాల స్థాయిలో ఎలా అమలు చేస్తున్నారు అన్న దానిపై విద్యార్థులు ఆసక్తికరంగా చర్చించారు. ప్రాథమిక అక్షరాస్యత, బహుశాఖలలో నేర్చుకునే విధానం, నైపుణ్యాల ఆధారిత విద్య ఎలా అమలవుతోంది అనే అంశాలపై డా. గోపాల్ రెడ్డి వివరంగా తెలియజేశారు.

**విద్యలో వినూత్న ప్రయోగాలు:**

చైర్మన్ గారు వివరించిన ముఖ్యమైన అంశాల్లో ఒకటి %–% 5వ తరగతి విద్యార్థులు మార్చ్ 2025లో SSC (10వ తరగతి) ఇంగ్లీష్ బోర్డు పరీక్ష రాయడం. ఇది విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించే గొప్ప పద్ధతిగా అభివర్ణించబడింది.

"ఇది ఒత్తిడి పెట్టడం కోసం కాదు – విద్యార్థులకు తమ సామర్థ్యాలపై నమ్మకం కలిగించడం కోసం చేసిన ప్రయోగం," అని చెప్పారు డా. గోపాల్ రెడ్డి గారు.

**చర్చించిన ముఖ్యాంశాలు:**

1. బోధనా విధానాలు:

రట్టుపాఠాలను విడిచిపెట్టి, విజువల్ లెర్నింగ్, మైండ్ మ్యాప్స్, యథార్థ జీవన పరిచయాల ద్వారా బోధన జరుగుతోంది.

**2. అస్సెస్‌మెంట్ పద్ధతులు:**









నిరంతర మూల్యాంకనం, సామర్థ్యాధారిత అసెస్‌మెంట్ మోడల్స్ ద్వారా విద్యార్థుల నైపుణ్యాలు అంచనా వేయబడుతున్నాయి.

**3. నైపుణ్యాభివృద్ధి సహపాఠ్య కార్యకలాపాలు:**

కళలు, కమ్యూనికేషన్, పర్యావరణ శాస్త్రం, సాంకేతికత ఇవన్నీ విద్యా వ్యవస్థలో భాగంగా నిలిచాయి. విద్యార్థుల పోర్ట్‌ఫోలియోలు, క్లబ్‌లు, ప్రాజెక్టులు ప్రదర్శించబడ్డాయి.

**4. రాష్ట్ర కేంద్ర పాఠ్యప్రణాళికల తేడాలు:**

రాష్ట్రం పాఠ్యాంశాల మధ్య ఉన్న వ్యత్యాసాలను చర్చించారు. సామ్యమైన కనీస అవగాహన ఫ్రేమ్‌వర్క్ అవసరం అనే దానిపై చైర్మన్ ప్రస్తావించారు.

**5. పర్యావరణ బాధ్యత:**

విద్యార్థుల్లో పర్యావరణ ప్రేమను పెంపొందించేందుకు స్కూల్‌లో "ఇంటర్నేషనల్ క్లీన్లినెస్ డే", వాటర్ సేవింగ్ డ్రైవ్‌లు వంటి కార్యక్రమాలు అమలవుతున్నాయి.

**ఇంటర్న్స్ అనుభవాలు:**

ఇంటరాక్షన్ అనంతరం విద్యార్థులు తరగతులు, లైబ్రరీ, ల్యాబ్స్ సందర్శించి విద్యార్థులతో, ఉపాధ్యాయులతో ప్రత్యక్షంగా మాట్లాడారు. వారు చూశారు:

ద్విభాషా బోధన

ప్రాజెక్ట్ ఆధారిత అసెస్‌మెంట్ పద్ధతులు

ఉపాధ్యాయుల రిఫ్లెక్షన్స్ ఫీడ్‌బ్యాక్

డిజిటల్ టెక్నాలజీతో బ్లెండెడ్ లెర్నింగ్

గురించి మేము పుస్తకాల్లో చదివాం, కానీ ఇక్కడ అది జీవంగా కనిపించింది," అన్నారు పీజీ విద్యార్థిని శ్రావణి.

**చైర్మన్ ముగింపు సందేశం:**

"వాస్తవ మార్పు తరగతి గదిలో మొదలవుతుంది. పిల్లలు వినబడినప్పుడు, అర్థం చేసుకున్నప్పుడు, ప్రేమతో సవాలు చెయ్యబడినప్పుడు – విద్యలో విప్లవం జరుగుతుంది," అన్నారు డా. కోమటి రెడ్డి గోపాల్ రెడ్డి .

ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీ కోమటి రెడ్డి అభిషేక్ రెడ్డి, వైస్ ప్రిన్సిపల్ శ్రీమతి మాధవి సంగీ పాల్గొన్నారు.

ఈ ఇంటర్న్‌షిప్ కార్యక్రమం విద్యా రంగానికి పరిశోధనాత్మక దిశలో విశ్లేషణను అందించి, స్కూల్ స్థాయిలో సరళమైన విధానాలపై అవగాహన పెంచింది. ఇంటర్న్స్ అందరూ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్స్ నిర్వాహకులు, అధ్యాపకులు, విద్యార్థులకు ధన్యవాదాలు తెలియజేశారు



